# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society Inc.

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక



Visit TFAS Home Page http://www.tfas.net July – August 2006

Telugu Fine Arts Society (TFAS)
c/o, Satya Nemana
32 Orchard Avenue West
Holmdel, NJ 07733

PRSRT STD
US Postage PAID
Permit# 1766

Return Service Requested

# Stone & Tile Outlet

## Warehouse Outlet - Factory Direct to You

- **Granite**
- **Marble**
- **Porcelain**
- **Slate**
- **Ceramic**
- **Onyx**
- **Travertine**
- **Tumbled Stones**
- **Jerusalem Gold**

Large Inventory of Slabs and Tiles 50,000 sq.ft Warehouse

2,000 sq. ft. Showroom 100's of colors & styles

In-House Designers Free Estimates Complete Expert Installations

*Also Available*
*Natural Stone-look Porcelains at a fraction of Natural Stone Prices*

Kitchen Countertops Vanities Fireplaces

**OPEN SATURDAY 10:00am to 2:00pm**

Easy access from NJ Tpke, Routes 1, 27, 18, 130 & 287

**475 Jersey Ave**
**New Brunswick, NJ 08901**

Phone: 732-828-0100
Fax: 732-828-6162
**E-mail: sales@stoneandtileoutlet.com**
**www.stoneandtileoutlet.com**

*Your one-stop shop for all of your Natural Stone, Porcelain, and Ceramic Tile floor & wall needs at warehouse outlet prices.*

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**

(A tax exempt and not for profit corporation)

8 Norton Road, East Brunswick, NJ 08816

# తెలుగు జ్యోతి

సంపుటి : 23 సంచిక : 4

జూలై - ఆగస్టు 2006

**Board of Trustees 2006 & 2007**

**President**
*Ramakrishna Eleswarapu*
8 Norton Road
East Brunswick, NJ 08816
(732) 390-5776
president@tfas.net

**Vice-President**
*Dr. Sunita Kanumury*
10 Bluebird Court
Randolph, NJ 07869
(973) 366-0509
vicepresident@tfas.net

**Secretary**
*V. Kumar Utukuri*
25 West Longview Road
Rockaway, NJ 07866
(973) 625-2190
secretary@tfas.net

**Treasurer**
*Rohinikumar Vemula*
1 Gina Court
East Hanover, NJ 07936
(973) 884-1633
treasurer@tfas.net

**Annual Events**
*Mr. Sudhakar Rayapudi*
(973) 208-8957
srayapudi@gmail.com

**Youth Services**
*Premanand Nandiwada*
(732) 683-0827
neelun@yahoo.com

**Membership Services**
*Satya Nemana*
(732) 264-5756
membership@tfas.net

**IT Services**
*Anantha Sudhaker Uppala*
(732) 906-9460
info@tfas.net

**Community Affairs & Special Projects**
*Pathanjali Kadiyala*
(609) 919-0680
projects@tfas.net

**Advisor**
*Mr. Dama Venkaiah*
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com

**Founder Editor:**
Late Kidambi Raghunath

**Editor:** Murty P. Bhavaraju, bhavaraju@optonline.net, Ph: (908) 252-9434

Mail articles to: 231 Marcia Way, Bridgewater, NJ 08807.
**Associate Editors:** Anantha Sudhaker Uppala - Production Support; Radha Kasinadhuni - Essays & Community News; Syamala Dasika - Stories; Vaidehi Sasidhar – Poems.
**Editorial Committee:** Ramakrishna Eleswarapu, V. Kumar Utukuri

## మా మాట

తెలుగు జ్యోతి ఖర్చులకు తమ ads ద్వారా సహాయపడుతున్న వారికి, ముఖ్యంగా తమ ad లో సగం పేజీ మన రచనలకు 'డొనేట్' చేసిన వారికి ధన్యవాదాలు. 5వ పేజీలో కొత్త ad rates తో పాటు page/magazine sponsorship వివరాలు చూడండి. తెలుగు జ్యోతి శ్రేయోభిలాషులు పేజిగాని, పత్రికగాని sponsor చేస్తే, మరికొన్ని half & half ads వస్తే తెలుగు జ్యోతి ఖర్చులకు సరిపోతుంది, రచనలకు మరికొంత చోటు వస్తుంది.

ఇక్కడ, భారతదేశంలోను ఎన్నో తెలుగు పత్రికలున్నా తెలుగు జ్యోతికి తమరచనలను పంపుతున్న రచయితలకు ధన్యవాదాలు. పేజీలు సరిపోక అన్ని రచనలను వెంటనే ప్రచురించడం కుదరకపోవచ్చు -- ముఖ్యంగా పెద్దరచనలను (4-5 పేజీలు). అయినా మీరచనలను పంపడం మానకండి.

ఈసంచికలో రచనలు: రాజస్థాన్ నగరాల పర్యటన, తరంగాలు - వేదాంతం, ఇండియాలో 'క్యూ', హాస్యంతో సందేశాలు, సంగీతం, మన సభ్యుల సన్మానాలు (చలపతి శర్మ, యస్వీ. రామారావు), గేయాలు, youth writer, ... Good variety I hope!

## విషయ సూచిక

మామాట -- 3
From the President 5
New advertisement rates from Jan 1 5
Krishna Vemuri award in art 9
మూడు నగరాల ముచ్చట్లు - చల్లా సత్యవతి 11
సన్మానం - రాధిక శాస్త్రి 16
వేసవిలో ఓ రోజు - వైదేహి శశిధర్ 17
ప్రతీచి ప్రేమ గీతాలు - శారదపూర్ణ శొంఠి 17
తరంగాలు - డా. సుదర్శన్ రాజ్ 19
నీవేమి దాచగలవు-యదుకులభూషణ్ 24
సంకట్ కాల్ మే... - వంగూరి రాజు 26
మెఱుపులు: -- వేమూరి వేంకట రామనాధం 30
Sri Ganapathi ..-Padma Lanka - 33
లిటిల్ ఇండియా - శ్యామలాదేవి దశిక 34
త్యాగయ్య - రాధాభవతారణీదేవి 37
A multi-faceted personality 37

**ముఖచిత్రం:**

పద్మశ్రీ డా. యస్వీ. రామారావు

(Our apologies for using a black & white copy of a beautiful color painting)

ఇది ఎప్పుడూ అడిగే విషయమే: ఎటువంటి కథలు, వ్యాసాలు, గేయాలు మీకు నచ్చుతాయో చెప్పండి. మాకు దగ్గరలో ఉంటే typing-mailing కి సహాయం చేయగలిగితే చెయ్యండి.

- భావరాజు మూర్తి.

**ADVERTISEMENT DONATIONS**: Inside Full page: $300, Half page: $180 Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December

The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS

**All Smiles**

**General, Cosmetic, & Implant Dentistry**

**Vishali Nandiwada, D.M.D**
**High Quality Personalized Care**

**Office Hours by Appointment**
24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-2622**

**************************************************************

**Lakshmi Nandiwada, M.D., F.A.A.P**
**Board Certified in Pediatrics**

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 431-0505**

Office Hours by Appointment
Most Insurances Accepted

**************************************************************

**Prem A. Nandiwada M.D., M.S.**
**Board Certified in Internal Medicine**
**Gastroenterology**

24 Plaza 9, Manalapan, NJ 07726
**(732) 625-0210**
267 Hobart Street, Perth Amboy, NJ 08861
200 Perrine Road, Suite 227, Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office Hours by Appointment
Most Insurances Accepted

## From the President......

During summer our members are generally busy with children's graduation parties, summer camps, arangetrams, vacation travel and visits by family from India. With the coming of age of children born and brought up in the US, there are also a few weddings to attend. For that reason the trustees have shied away from arranging any programs in the summer months.

As I write this message, under the able and enthusiastic guidance of Sunitha Kanumuri and Satya Nemana preparations are apace for the annual picnic on Aug 6. We have realized that the e-mail addresses and telephone numbers of a good number of members have changed and need updating. Satya Nemana and Sudhakar Uppala are working on a member feedback page on the website so that updates can be done online by the members. I encourage the members to use this facility for providing comments on how we can improve the activities of the society.

We need a large infusion of new members and new ideas. Please spread the word among the Telugu friends if they are not already members of TFAS. If you come across new talent please encourage them to contact TFAS trustees.

On Sep 2 TFAS is organizing a Kuchipudi Dance ballet and a Harikatha at the Bridgewater temple. Hope to see you all there.

Oct 28$^{th}$ or Nov 4$^{th}$ is the tentative date for our Deepavali function. We are finalizing the venue and the contents of the program. Your suggestions are appreciated.

On Sep 10, HELP Foundation will be conducting its annual walkathon. Please have your children (and you too) register at www.helpfoundation.org. All of us are very much aware of the tireless efforts of Madhavi and Sankara Rao Polepalle over the years for the orphans in India.

Vegesna Foundation, whose focus is on rescue and rehabilitation of children suffering physical and mental handicaps in India, has requested our organizational support for a fund raising music and dance program at the temple on Oct 15, 2006 in the evening. We have agreed to provide publicity for the event.

-- **Ramakrishna Eleswarapu**

## New Telugu Jyothi Advertisement Rates Effective January 1, 2007

TFAS appreciates the support of advertisers to meet part of the expenses of Telugu Jyothi. The advertisement rates changed little since the beginning. Trustees approved the following new rates to become effective January 1, 2007.

**Annual Advertisement Rates:**
Half page inside: $200 (One issue: $50)
Half & Half inside (half page ad and sponsor half page for articles): $300
Full page inside: $400 (One issue: $100)
Full page inside front or back cover: $500
Full page outside back cover: 600

**Sponsorship without advertisement:**
Full page per year: $200
(Will include a note on top of page "This page is sponsored by ..... in honor of ..... )
Full magazine per issue: $600
(Acknowledgement on Telugu Jyothi front cover)

## TFAS Ugadi Program Accounts: April 22, 2006

| Description | Amount |
|---|---|
| Number of Tickets Issued (Sold + Complimentary) | 489 |
| New Members (Life + Annual) | (4+1) |
| **Income** | |
| Collections at the Door | $4768.00 |
| Vendor Fees Received | $651.00 |
| Advertisement Revenue | $350.00 |
| Competition Participation fee | $1160.00 |
| Donations* | $1500.00 |
| **Total** | **$8429.00** |
| **Expenses** | |
| Auditorium (Hall Rental, Janitors, Ushers, Tips) | $1320.00 |
| Tips for custodians | $350.00 |
| Food (Samosa + Dinner, Suma Foods) | $3000.00 |
| Misc. Food (Jilebi, Brownies, Bananas | $139.04 |
| Trophies and Plaques | $1008.50 |
| Paper supplies | $264.08 |
| **Total** | **$6081.62** |
| **Net Income** | $2347.38 |

**Donation by TANA Foundation and Indus Mortgage*

New Membership or renewals: Please download the application form from www.tfas.net.
Please inform address and telephone number changes to membership@tfas.net to avoid TFAS paying postage for returned magazines with incorrect address.

# GROVE DENTAL CARE

We Speak TELUGU

Cosmetic & Family Dentistry

**DR. SABITHA B SUNDARESH MDS, DDS**

**652 GROVE AVE**

**EDISON NJ 08820**

**(732)-549-6082**

*FILLINGS
*ROOT PLANING
*CROWNS & BRIDGES
*LAMINATES
*ROOT CANAL
*WHITE FILLINGS
*DENTURES
*WHITENING
* FLOURIDE TREATMENT
*EXTRACTIONS
*PARTIALS
*BONDING

We welcome you and your family to visit the state of the art office meet the doctor and the staff who speak your language and work with you to satisfy your dental needs and bring lasting smile

* Quality care
* Friendly & Family Atmosphere
* Emergencies seen the same day
* Seniors citizen discounts
* Most Insurances accepted
* Convenient Hours
* Saturday Appointments
* Late Evening Appointments

We are conveniently located in the heart of Edison, which is accessible by major parkway and near to metro park train station.




**Grove Dental Care**
**652 Grove Avenue**
**Edison NJ 08820**
**(732)-549-6082**

# PROGRESSIVE REALTY PARTNERSHIP

**Dr. H. S. Gopalaswamy**
**33 King Arthur Ct., New City, NY 10956**
**Phone: (845) 708-0011**

**Mr. Venkaiah Dama**
**143-02 45th Ave. Flushing, NY 11355**
**Phone: (718) 886-1034**

INVESTING IN: MOTELS, STRIP MALLS LAND
RENOVATING AND/OR BUILDING MOTELS

SINCE 2003 BOUGHT AND PROMOTED FIVE VENTURES $15M
TWO VENTURES WORTH 20M IN PIPE LINES

SEEKS ASSOCIATES AND INVESTORS

**RETURNS**

**Associates**
Disbursement 8%/year
Tax benefits & Equity Build up
Capital gains

**Investors**
Corporate and personal guarantees
for principal with up to 10% return
Term two to three years


# Telugu Fine Arts Society

***Presents***

## Krishna Parijatham, a Kuchipudi Dance Ballet by Divya Yeluri's Troupe

## &

## Harikatha Sri Gajendra Moksham by SMT. JAYANTHI SAVITRI

**(Bhaagavataarini of Tirumala Tirupathi Devasthanams)**

## Saturday September 2, 2006 at 3:00 pm at

**Sri Venkateswara Temple (Balaji Mandir) & Community Center**
**780 old Farm Road, Bridgewater, NJ 08807 (Ph.** 908-725-4477)
**Directions at http://www.venkateswara.org/conveyance_1.htm**

To support such events of artistic merit and cultural value and to defray the expenses TFAS appreciates your generous donations which are tax-deductible under the IRS code. You may contact the following for further details or visit us at www.tfas.net

Ramakrishna Eleswarapu, 732 390 5776
Prem Nandiwada, 732 683 0827
Sudhakar Rayapudi, 973 208 8957
Sunita Kanumuri, 973 366 0509
Satya Nemana, 732 264 5756
Patanjali Kadiyala, 609 919 0680
Rohinikumar Vemula, 973 884 1633
Kumar Utukuri, 973 625 2190
Anantha Sudhaker Uppala, 908 251 5330

**Aravind Doshi, M.D.**
(Gujarati & Hindi)

**Aparna Chandrasekaran, M.D.**
(Tamil & Hindi)

INTERNAL MEDICINE/PRIMARY CARE PHYSICIAN

**PREVENTION IS BETTER THAN CURE**

*High Blood Pressure, Diabetes &
High Cholesterol are "Silent Killers"
*Tight Control will prevent Heart Attacks & Stroke

*Hospital affiliation with J.F.K. Medical Ctr.,
Muhlenberg Medical Ctr., St. Peters Hospital

*We accept Medicare, Medicaid &
most other Insurance Plans

**Office Hours:**
Mon to Fri 9:00am to 6:30pm
Saturday 10:00am to 3:00pm

**906 Oak Tree Rd. Suite J, South Plainfield, NJ 07080**
(Corner of Oak Tree Rd & Park Ave)

**Tel: 908-822-2277**

This Page is sponsored by Pediatric and Adolescent Care Associates

Pediatric and Adolescent Care Associates

**Ravi S. Chennapragada, MD, FAAP**

Board Certified in Pediatrics
Experienced and individualized care

Daytime, evening, or weekend appointments available

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation
Most insurance plans accepted

Attending pediatrician at:

Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center ▪ JFK Medical Center
Somerset Medical Center ▪ Muhlenberg Regional Medical Center

▪ Two convenient locations ▪

676 Route 202-206 North, Building 2
Bridgewater, New Jersey
(908) 927-1155

1667 Oak Tree Road
Edison, New Jersey
(732) 205-0020

## KRISHNA VEMURI AWARD IN ART, 2006

-- Professor V.V. Ramanadham

Vemuri Chandravati Ramanadham Charitable Trust, Hyderabad, has instituted a Krishna Vemuri Award in Art. The first award was given to the eminent artist, Padma Sri S.V. Rama Rao on January 7, 2006, at a luncheon function in Hyderabad, India. It was presided over by the eminent scholar, Professor G.V. Subrahmanyam, ex-Vice-chancellor of Potti Sriramulu Telugu University.

Krishna Vemuri was a very active member of the Telugu Fine Arts Society in New Jersey. He acted as its Treasurer for two terms. He endeared himself to a very wide circle of friends, thanks to his inherent qualities of affection and community service. He drew several pictures and paintings. Art and photography were his major extra-curricular interests. Several years ago he secured appreciation from Air India for his painting entitled 'Sagorika'.

He organized the Art Exhibition at the TANA Conference in 1993 in New York. It was inaugurated by the then Chief Minister of AP, Mr. N.T. Rama Rao, and was appreciated by several eminent persons such as Sri Vavila Gopalakrishnayya, a famous, veteran freedom fighter. Mr. P.D.N. Rao came from India, with many of his own drawings, to assist in the success of the event. The theme of the Exhibition was the inherent 'athyatmic' content of Art, coupled with the glory of Telugu heritage and culture.

Padma Sri S.V. Rama Rao was offered a large-sized plaque as a token of the award, with a couplet in it: "May the memory of Krishna Vemuri Live long in your Art's glory."

Apart from being a reputed artist, Padma Sri S.V. Rama Rao is a talented man of letters, familiar to the readers of 'Telugu Jyoti'. He has recently published a book of poems in Telugu.

While accepting the award, Padma Sri Rama Rao spoke on the state of art in Andhra Pradesh today and referred to the intrinsic value of a work of art. He distributed prizes to the winners in the Art contests held a few days earlier by VCRC Trust at Bala Bhawan, Hyderabad, for children divided into senior, junior and sub-junior groups, with the co-operation of Mr. Kishan, the concerned officer at the Bala Bhawan. The prize-winners were thrilled to receive the prizes at the hands of the distinguished artist.

Several local men of letters and artists - such as Acharya S.V. Rama Rao, Acharya K. Venkata Rao, Dr. Nyshadham Prabhakara Rao (an eminent Vedic scholar), Mr. P.D.N. Rao and Mr. Bhima Rao - were among the distinguished participants in the function. A music concert was organized towards the end of the function, with the assistance of the talented mridangist, Mr. M. Subrahmanya Prasad.

May I close this note by repeating a suggestion I made to the awardee, a 'Padma Sri', at the function: "Sir, 'padma' stands for purity and 'Sri' stands for affluence. Please combine the two ideas and produce an appropriate painting. You are a poet too. You can surely do this."

PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF
INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 25 YEARS

## DR.VIJAYA RADHAKRISHNA MD, FAAP

Board certified Pediatrician and Professor of Pediatrics an UMDNJ

Actively teaching medical, PA students and Pediatric Residents

Children with disorders including asthma, hyperactivity and attention deficits, and childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offer telephone advice during office hours. We also provide prenatal counseling for expectant parents as well as advice on lactation by our certified nurses

***Dedicated & Experienced Associates***

Dr. LOVELY MATHEW
Dr. SHARADA GOWDA
DR. MEERA JOSHI
DR. MILAN KAPADIA
(Male Pediatrician)
DR. KALPANA REDDY KONDA

*Admission Privileges as Senior Pediatrician at Five Hospitals*

| | |
|---|---|
| New Brunswick: | RWJH and St. Peter's University Hospital |
| Edison: | John F. Kennedy Medical Center |
| Plainfield: | Muhlenberg regional Medical Center |
| Somerset: | Somerset Medical Center |

*We accept over 20 Health Care Insurance Plans*
*Two fully modern offices with state of the art diagnostic equipment and computers*

155 Stelton Road
Piscataway, NJ 08854
(732) 752-8442

172 Summerhill Road, Suite #4
East Brunswick, NJ 08816
(732) 390-7552

*Monday-Saturday (Day and Evening Hours)*
*Sunday: 9 AM – 12 Noon (Piscataway office only)*
*Separate waiting rooms for sick and well care*
*Best of all, we communicate in Indian Languages*

# మూడు నగరాల ముచ్చట్లు

-- చల్లా సత్యవతి

మహేష్, అపర్ణ రాజస్థాన్ పర్యటన ముగించుకుని వచ్చేసారు. టాక్సీ దిగగానే శాంతమ్మ వీధిగుమ్మంలోనే నవ్వుతూ పలకరించారు.

"ఇబ్బందులు లేకుండా ప్రయాణాలన్నీ చేసుకుని క్షేమంగా వచ్చారు. చాలా బాగుంది. ఈ కాఫీలు త్రాగి స్నానాలు చేసి విశ్రాంతి తీసుకోండి". మహేష్ తల్లి వెనకాలే వెళ్ళి "జైపూర్ లో మన శోభ వాళ్ళింట్లో రెండు రోజులున్నాము. శ్రీకర్ బాగా ఆడుకొంటున్నాడు. మేమిచ్చిన బొమ్మకుక్క బొమ్మను అసలు వదలలేదు. ప్రణవ్ చదువులోనూ, మిగితా యాక్టివిటీస్ లోనూ మంచి ఉత్సాహం చూపిస్తున్నాడు. శోభ ఈ అద్దాల పర్సు, ఎంబ్రాయిడరీ చేసిన శాలువా నీకిమ్మంది". శాంతమ్మ అందుకొని లోపలికెళ్ళారు. మధ్యాహ్నం రత్నమ్మగారు వడ్డించిన వేడివేడి వేపుడు, గోంగూర పచ్చడి, పెరుగుతో తృప్తిగా భోజనాలు ముగించుకుని అంతా టీవీ ముందు కూర్చున్నారు. అపర్ణ పెట్టెలోనుంచి రంగు కాగితంతో చుట్టిన పటం తెచ్చి, అత్తగారి చేతుల్లో పెట్టింది. విప్పిచూడగానే ఆమె కళ్ళు ఆనందంతో మెరిశాయి. "సింహాసనాశీనురాలైన సరస్వతీదేవి తైలచిత్రం! చేతిలో వీణ, ప్రక్కన అందాల నెమలి. ఆ శారదాదేవి ఎదురుగా సాక్షాత్కరించినట్లే అనిపిస్తోంది." అపర్ణా ఇంత అందమైన చిత్రం మీకెక్కడ దొరికింది?" అని సంబరపడుతున్న ఆమెతో "దానికంతా మంచి కథ వుంది అత్తయ్యా. మహేష్ తీరిగ్గా చెప్తారు. ముందుగా మా ట్రిప్పు విశేషాలన్నీ చెప్పాలికదా.

ఈ రెండు వారాల్లోనూ ఎన్నో కొత్త ప్రదేశాలు తిరిగాము. అద్భుతమైన రాజప్రసాదాలు, సుందరనందనవనాలు యింకా ఎన్నో చూసే అవకాశం కలిగింది. కాళ్ళనెప్పులకు భయపడ్డారుకానీ, మీరుకూడా వస్తే చాలా బాగుండేది. ఆసంగతులు వింటే కూడా మీకు సంతోషం కల్గుతుంది" అంది అపర్ణ. వెంటనే శాంతమ్మగారు "నాస్నేహితులు విజయ, సుభద్రలకు ఇలాంటి విషయాలంటే ఆసక్తి ఉంది. ఇపుడే ఫోనుచేసి, రేపు మధ్యాహ్నం మనింటికి రమ్మని చెప్తాను. అందరం కలిసి మీవిశేషాలు వింటాము" అన్నారు. ఇంతలో ప్రక్క వాటాలోని రంజిత "అంకుల్, ఆంటీ వచ్చేశారా! రాజస్థాన్ చాలా బాగుందా? నేనడిగిన డ్రస్సు, గాజులు తెచ్చారా?" అంటూ తుఫానులాగ వచ్చేసింది. "తీసుకురాకపోతే ఈ గడుగ్గాయి ఊరుకుంటుందా. కానీ, మంచి వేడివేడి పకోడీలు తెస్తేనే అవి దక్కుతాయి." మహేష్ ఆ పిల్లని ఆట పట్టించాడు. "అదేంభాగ్యం. అర గంటలో తెస్తాను" అంటూ పరుగు తీసింది.

మర్నాడు శాంతమ్మ స్నేహితురాళ్ళు , రంజిత క్లాస్ మేట్స్ అంతా పదిమంది వరకూ వచ్చారు. మహేష్ నాటకీయంగా "రెడీ, చెప్పేస్తున్నా. సావధానంగా అవధరించండి. అనగనగ". పిల్లలంతా బుడుగు స్టైయిల్లో "గనగనవద్దు. కథ చెప్పూ" పకపకమంటూ గొడవచేసారు.

"మనదేశపు వివిధ రాష్ట్రాల ప్రజలసంస్కృతిలో, వేషభాషల్లో, ఆచారవ్యవహారాల్లో ఎంతో వైవిధ్యంవుంది కదా. అందుకే విదేశీయులు సైతం భారతదేశ పర్యటన పట్ల విశేష కుతూహలం చూపుతారు. రాజస్థాన్‌కి చాలా ప్రత్యేకతలున్నాయి. ఇంద్రభవనాలను తలపించే ప్రాసాదాలు, పురాతన చరిత్రను మనముందు చూపే శిధిలమైన కోటలు అసంఖ్యాకంగా వున్నాయి. ఈ కొద్దిరోజుల్లోను కొన్నింటిని మాత్రం చూశాము. రాజపుత్ర వీరుల అనన్య ధైర్య పరాక్రమాలు, దేశభక్తి, స్త్రీల పవిత్రత, ఆత్మాభిమానం శ్లాఘింపతగినవి. ముందుగా "పింక్ సిటీ" గా పేరుగాంచిన జైపూర్ జేరాము. విశాలమైన వీధులు, మార్కెట్టు స్థలాలు క్రమబద్ధంగా నిర్మింపబడ్డాయి. అన్ని భవనాలు, సామాన్యులు నివశించే ఇళ్ళు, గులాబిరంగులోనే వున్నాయి. పూర్వపురాజుల దర్బారు, సిటీపాలెస్, ఇంకా చంద్రమహల్ మకుటాయమానమైనవి. "హవామహల్" చిత్రమైన భవనం". రంజిత అందుకుంది "అవునంకుల్, నేను పుస్తకంలో చదివాను. హవామహల్ అంటే గాలి మేడనే అర్ధంకదా. లోపల ఏమీ వుండదుకదా". "అవును. నిజమే. కానీ, అయిదంతస్తుల ఆ భవనం గులాబిరంగులో వంకులాంకులుగా చాలా ఆకర్షణీయంగా వుంది. కొండపై ఠీవిగా నిలచిన "అంబర్ పాలెస్" జైపూర్ లో చాల ప్రసిద్ధమైనది. భవనంపై అంతస్తులనుండి రాణివాసపు స్త్రీలు నగరశోభను, ప్రకృతి దృశ్యాలను తిలకించేవారట. ఆ పాలెస్ లో అద్దాలగది విశేషంగా ఆకర్షిస్తుంది. రంగురంగుల బల్బులకాంతులతో దేదీప్యమానంగా వెలుగుతూ, ఎంతసేపైనా చూడాలనిపిస్తుంది "అంబర్ పాలెస్". తరువాత, దగ్గరలోనే వున్న వినాయకుని గుడి, శివాలయంలోని దైవదర్శనాలు చేసుకున్నాము". శాంతమ్మ "ఆ ప్రాంతాల గుడులలో పాలరాతి విగ్రహాలుంటాయని విన్నాను. మన దక్షిణాది గుడులలో వున్న రాతి, ఇత్తడి విగ్రహాలవంటివి కాదుటకదా". "అవునమ్మా, పాలరాతి విగ్రహాలే వుంటాయి. మంచి కళతోను, ధగధగ మెరిసే వస్త్రాభరణాలతోనూ చాలా అందంగా వుంటాయి. ఆనాటి జైపూర్ సంస్థానానికి చిహ్నంగా ఎన్నో గజరాజులను చూస్తాము. రాజ్యం నిర్మూలమైనపుడు ఏనుగలను భరించలేని ప్రభువులు వాటి "మావిటీల"కే దానాలిచ్చారట. ప్రస్తుతం యజమానులకు అవే జీవనాధారము. పర్యాటకులసవారీలకు టిక్కెట్లు వసూలు చేస్తారు.



16, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2832607, 2832501. Fax : 732 -2837383. E-mail : info@sonajewelers.com Website : www.sonajewelers.com

ఏనుగు వారిచ్చిన నాణేలను పుచ్చుకుని తలపై తొండముంచి ఆశీర్వదిస్తుంది. నాణేలను మాత్రం బుద్ధిగా యజమాని చేతుల్లో పెట్టడం చూసేవారికి వినోదంగా వుంటుంది". అపర్ణ చెప్పిన దృశ్యాన్ని తలచుకొని అందరూ నవ్వారు. ప్రక్కింటి అమ్మాయి ఐశ్వర్య "ఆంటీ, మీ విశేషాలన్నీ వింటే మాకుకూడా వెళ్ళాలనిపిస్తోంది. హాలిడేస్‌లో రాజస్థాన్ ట్రిప్పుకి మా డాడీని ఒప్పిస్తాను" అప్పటికప్పుడే నిర్ణయం జరిగిపోయింది.

నగర వీధుల్లో ఒంటెల బళ్ళు (ఊల్ గాడీలు) మన జట్కాలలాగ తిరుగుతుంటాయి. అంత ఎత్తు ఎలా ఎక్కుతారో అని ఆలోచిస్తుంటే, అయిదేళ్ళ పిల్లవాడిని మావిటీ అవలీలగ ఎక్కించేశాడు. పిల్లవాడు కేరింతాలు కొడుతున్నాడు! కొన్ని ప్రదేశాల్లోను, మేడలపైనకూడా నెమళ్ళు మనవైపు పావురాలలాగ తిరుగుతాయి! మబ్బులు కమ్మిన ఓ సాయంత్రం, మేము నడుస్తూంటే, ఓ నెమలి పురివిప్పి నాట్యం చెయ్యడం చూశాం. నాకెంతో ఆనందమనిపించి, ఫొటో తీశాను. సెంట్రల్ మ్యూజియంలో అనేక ప్రాంతాలకు చెందిన కళాఖండాలు, పూర్వపు ఆయుధాలు, అప్పటి రాజుల వస్త్రాలు, సింహాసనాలు అన్నీ చూశాము. క్రాఫ్టుస్ ఎంపోరియంలో జరీ, అద్దాల పనితనంగల డ్రెస్సులు, అలంకరణ వస్తువులు ఎన్నో వున్నాయి. కాని, ఖరీదులెక్కువ. అయినా ఈ పిల్ల ఊరుకోదని గాజులు అక్కడే కొన్నాం". రంజిత తలపై చిన్న మొట్టికాయ పడింది.

జంతర్ మంతర్: శాస్త్రజ్ఞుల పరిశోధనా ఫలితంగా నిర్మితమైనది. ఆకాశంలోని గ్రహాల, నక్షత్రాల స్థానములు, గమనముల తెలిపే "అబ్జర్వేటరీ". ఉదయపూర్ ని "సిటీ ఆఫ్ లేక్స్" అంటారు. పట్టణంలో అనేక సుందర సరోవరాలు, అందమైన తోటలు నయనానందకరంగా వున్నాయి. పిచ్‌డా లేక్ తీరానవున్న సిటీ పాలెస్ చుశాము. లేక్ పాలెస్, ఇంకా కొన్ని భవనాలను 5 స్టార్ హొటల్స్ గా మార్చారు. వాటి అద్దెలు గదికి 4000 రూ. పైనే వుంటాయి. ఆ విశేషం చూద్దామని ఒకరోజు అందులో బస చేస్తే సగం పర్సు ఖాళీ అయిందని మహేష్ గొడవపెట్టేశారు". అపర్ణ మాటలకు అందరూ నవ్వారు. "నెహ్రూ ఐలండ్ పార్క్" సరస్సు మధ్య దీవిలో రూపొందిన చక్కని ఉద్యానవనం. చాల ఎత్తునుండి ఫౌంటెన్స్ వెదజల్లే నీరు సూర్యకాంతిపడి, ఇంద్రధనస్సు రంగులతో దేదీప్యమానంగా మనసును స్వప్నలోకాలకు తీసికెళ్తుంది. దేవలోకంలో నందనవనమిలాగే వుంటుందేమో! మరొక వనం "సహేలియోంకీ బార్" కన్యకావనమట. అప్పటి రాజ కన్యలు చెలికత్తెలతో కూడి, అందమైన పావురాలై, చీకూచింతా లేక ఆడుకునేవారట. తోట మధ్య లోటస్ పూల్, నలువైపుల పాలరాతి ఏనుగులు ఆకర్షిస్తాయి. చెరువులో విరిసిన ఎర్రని, తెల్లని పద్మాల సోయగం కన్నులకు పండుగే. పూలనుండి వెలువడే పరిమళం, నీటితుంపరలతో కలిసి, మాపై పన్నీరు జల్లినట్లయినది!

ఆ మరునాడు, "జగదీశ్ టెంపుల్" దర్శించాము. మురళీధరుడు తన సహజ దరహాసంతో భక్తులను రంజింపచేస్తాడు. వెన్న, మీగడ, పటికబెల్లం, మిఠాయిలు అందరికి ప్రసాదాలుగా ఇచ్చారు. "లోక్ కళాభవనం"లో ప్రతిరోజు వివిధ కళా ప్రదర్శనాలుంటాయి. ముఖ్యంగా తోలుబొమ్మలాటలు చూసితీరాలి. రాజారాణి నృత్యాలు, నాగస్వరానికి పాముల ఆటలు, ఏనుగలపై యుద్ధాలు చాలా వినోదంగా వుంటాయి. రంగురంగుల దుస్తులు ధరించిన యువతులు తలలపై పదికుండలనుంచుకొని, అవలీలగ నాట్యాలు చేస్తారు. చూసేవారికి చాలా ఆశ్చర్యం గల్గుతుంది. అక్కడ గోరింటాకు (మెహిందీ) రకరకాల డిజైన్లతో పెట్టే మహిళలు తిరుగుతుంటారు". మహేష్ "అపర్ణకూడ పెట్టించుకొని రాజస్థానీ దుస్తులతో ఫొటోలు తీయించుకున్నది. మీరు చూస్తే రాజస్థానీ అమ్మాయే అనుకుంటారు. అంతెందుకు, చూసి నేనే ఆనవాలు కట్టలేదు తను నవ్వేదాకా". ఆ ఫొటోలు చూసి అంతా ఆశ్చర్యంగా చూసి నవ్వుకున్నారు. ఉదయపూర్ కి "త్రిపోలా" అనే పాలరాతి తోరణం స్వాగతం పల్కుతుంది. అప్పటి ప్రభువులు ఈ ప్రదేశంలో తులాభారం తూగి వెండి, బంగారాలు దానాలు చేసేవారట!

మరునాడు "రాణాప్రతాప్ మెమోరియల్" చూసాము. మహా పరాక్రమశాలి, అపూర్వదేశభక్తుడైన రాణా శౌర్యధైర్యాలకు చిహ్నంగా నిర్మితమైన నిలువెత్తు కాంశ్యవిగ్రహం చూసి నివాళులర్పించాము. "హల్దీఘాట్" అనే ప్రదేశంలో రాణాకు, అక్బర్ చక్రవర్తికీ ఘోరయుద్ధం జరిగింది. ఆ దృశ్యాలు పర్యాటకులకు చిత్రంగా తీసి చూపిస్తున్నారు. విశ్వాసపాత్రమైన "చేతక్" అనే అశ్వం వీరమరణం పొందిన తన స్వామి రాణాను యుద్ధభూమినుండి కొన్ని మైళ్ళు తీసికొనిపోయి, అతనివారికి అప్పగించి తాను అక్కడే నేలకూలినదట! మా కళ్ళు చెమర్చాయి. "చేతక్ మెమోరియల్" కూడా చూశాము. కళ్ళతో చూసినట్లుగ గైడు వివరించాడు.

ఉదయపూర్ సమీపంలో "ఏక్ లింగ్ జీ" అనే శివాలయంలోని పంచముఖ శివునికి అభిషేకం చేయించుకున్నాము. అతినున్ననైన నల్లరాతితో మలచబడిన ఆ మహేశ్వరమూర్తికి ప్రణతులర్పించాము. మనదేశంలో తిరుపతి దేవస్థానము చాలా సంపన్నమైనదికదా! రాజస్థాన్ లో అతిప్రసిద్ధమైనది "నాథ్ ద్వారా" దేవాలయం. తిరుపతి తరువాత మిక్కిలి ధనవంతమైన గుడి అని, ప్రతి రోజూ లక్షల ఆదాయం వుంటుందనీ పూజారులవలన తెలిసింది. సర్వాలంకార భూషితుడైన శ్రీనాథ్‌జీ దేవకీ నందనుడు, వేణునాదలోలుడై దర్శనమిస్తాడు. ఈ

## Dr. Bala Jonnalagadda, M.D., F.A.A.P

(Female Doctor)

**Experienced Board Certified Pediatrician**



***Friendly, Caring Service for Newborns, infants, Children, and Adolescents***

<u>Services Include:</u>

*Free Prenatal Consult* *Well Visits* *Immunizations* *Sick Visits*
*School Physicals* *Sports Physicals* *Travel Vaccines*

*DAY, EVENING, & SATURDAY APPOINTMENT AVAILABLE*
*WALK-INS WELCOME, 24-HOUR EMERGENCY COVERAGE*
*MOST INSURANCE PLANS/HMO/MEDICAID ACCEPTED*

**Location :** 330 Livingston Avenue, New Brunswick, NJ 08901
**Phone:** (732) 545-9878
**AMPLE PARKING AVAILABLE**



## Asalatha "Asha" Vikuntam

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

**Abrams, Hutchinson & Associates**

**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

సుందరమూర్తిని పోలిన విగ్రహాలు, చిత్రపటాలు అనేకచోట్ల వెలిశాయి.

ఉదయపూర్ నుండి, అతిపురాతన చరిత్రగల "చిత్తోర్ ఘడ్" చేరాము. పురాతన రాజుల కోటలు, బురుజులు, రహస్యకందకాలు శిధిలాలైనా ఆనాటి చరిత్రకు సాక్షులుగా వున్నాయి. భారత చరిత్రలో చిరస్థాయిగా కీర్తినందిన ఇద్దరు నారీమణులకిది జన్మభూమి. మొదటి వనిత 16వ శతాబ్దమునాటి భక్తమీరాబాయి. ఆమె బాల్యంనుండీ గోపాలుని ఆరాధించి, తన భర్తగా మనస్సులో వరించినది. భోజరాజు పట్టమహిషియైనా ఆఐశ్వర్యం, రాజభోగాలు ఆమెకేమాత్రం రుచించలేదు. సదా కృష్ణధ్యానంలోవుంటూ, గిరిధర్ గోపాల్ ముద్రతో వందలాది గీతాలను స్వయంగా రచించి పరవశంతోపాడి, నాట్యం చేసేది. యాత్రికులతో పాటుగా అనేక పుణ్యక్షేత్రాలు దర్శించి, చివరకు ద్వారకలో కొలువున్న నందనందునిలో లీనమైన ధన్యురాలు మీరా! ఆమెకొరకు భోజరాజు నిర్మించిన కృష్ణమందిరానికి వెళ్ళాము. ప్రతిరోజూ భక్తులు వచ్చి, ఆమె భజన్స్ గానం చేస్తూంటారు. ఆమెగీతాలెంతో ప్రాచుర్యం పొందాయి. నేటికీ సంగీతసభలలో మీరా భజన్స్ విని ఆనందిస్తున్నాము. నాట్యసభలలో తన్మయంగా చూస్తున్నాము. "మేరేతోగిరిధర్ గోపాల్" ఆరోజంతా కర్ణపేయంగా వినిపిస్తూనేవుంది! భక్తమీరా మధురభక్తికి ప్రతీక.

"చిత్తోర్ ఘడ్ " కు చెందిన రెండవ విఖ్యాతవనిత "రాణీ పద్మినీ దేవి". రాణా రతన్ సింగ్ భార్య. అసమాన సౌదర్యవతి. నవాబు అల్లా వుద్దీన్ ఖిల్జీ ఆమెను చూడాలని పట్టుపట్టగా, నేరుగా చూపడం ఇష్టంలేక అద్దంలో ఆమె ప్రతిబింబం మాత్రం చూపించిన భవనమే "పద్మినీపాలెస్". శిధిలమైనా, ఆకథను నేటికీ జ్ఞాపకం చేస్తూ నిలిచివుంది. నవాబు సైనికులు రాణాను రహస్యంగా బంధించి రాణిని తమవశం చేయమని నిర్భందించారు. అందుకు సమ్మతించి, రాజపుత్రులు రాణిపద్మినీదేవిని, ఏడువందలపల్లకీలలో, చెలికత్తెలతో సగౌరవంగా పంపే ఏర్పాటు చేసారు. కాని ఆశ్చర్యం! గమ్యస్థానం చేరగానే పల్లకీబోయీలు, చెలికత్తెలూ అంతా యుద్ధవీరులుగామారి, తురక సైన్యంపై విరుచుకుపడ్డారు. ఘోరయుద్ధంజరిగాక, నవాబు అతికష్టమ్మీద ప్రాణాలు దక్కించుకున్నాడు. రాజపుత్రులెంత శౌర్యప్రతాపాలు చూపించినా, విధికి తలవంచి, బంధింపబడ్డారు. ఈ వార్త అందగనే, పద్మినీతోసహా స్త్రీలందరూ అగ్నిప్రవేశం చేసి, తమమానధనాన్ని రక్షించుకొని భారత చరిత్రలో శాశ్వత కీర్తిని పొందారు.

ఆరావళీ పర్వతశ్రేణులలో భాగమైన "మౌంట్ అబూ" జగత్ప్రసిద్ధమైన దిల్వారా జైనదేవాలాయాలకు ఉనికిపట్టు. టూరిస్టుబస్సులో బయలుదేరి ముందుగా "గురుశిఖర్" సన్‌సెట్ - పాయింటుకి వెళ్ళాము. అగ్నిగోళంవంటి ఆదిత్యుని అస్తమయం కన్నులారా చూసాము. ప్రకృతి దృశ్యాలు చూసుకుంటూ ఎత్తుపల్లాలలో నున్న చిన్నగుట్టపైవున్న "అచలేశ్వర్" లోని శివుని, ఆధారదేవినీ దర్శించుకున్నాము. "మౌంట్ అబూ" బ్రహ్మకుమారి మత కేంద్రమని తెలిసి, పైనుండే చూసి, బాగా అలసినందున ఆరోజు విశ్రాంతి తీసుకున్నాము. "అబూ" అతిపురాతనమైన (11, 12 శతాబ్దములు) "దిల్వారా" జైనదేవాలయములకు స్థానం. అసమాన కళాసంపన్నమైన ఈ దేవాలయాల గర్భగుడులలో మాత్రం జైనగురువుల విగ్రహాలున్నాయి. మిగతాభాగాలలో హిందూదేవీ దేవతల పాలరాతి మూర్తులు ఎంతో కళాత్మకంగా మలచబడ్డాయి. ఉమాదేవి, లక్ష్మీసరస్వతులు, శీతలాదేవి ఇవిగాక కోమలమైన పుష్పలతలు, విరిసీవిరియని కుసుమాలు ఎంతో నేర్పుతో సృష్టించారు. పైన సీలింగులపై వివిధభంగిమలలో అప్సరసల నాట్యాలు, వ్రేలాడుతున్న పూలతోరణాలు వర్ణనాతీతములు. లెక్కకు దిల్వారా టెంపుల్స్ చాలా వున్నా, అయిదు ముఖ్యమైనవి మాత్రం చూసాము. ఇవి శిల్పవైభవంలో "తాజ్ మహల్"కు సాటియైనవి అని చెప్పారు. అప్పటి ప్రభువులు శిల్పులకు విగ్రహాల ఎత్తు వెండీబంగారాలు కానుకగా యిచ్చేవారంటే, కళకు ఎంతవిలువ ఇచ్చారో అర్ధమవుతుంది. ఆ దేవాలయాలను ఒక గంటలో చూసితృప్తిపడక మర్నాడు మళ్ళీవెళ్ళి సావకాశంగా, గైడు సహాయంతో చూసి ఆనందించాము". మహేష్ హఠాత్తుగ "ఇక్కడ ఎవరైనా బ్రహ్మగారిగుడి చూసారా?" అనగా ఎవ్వరూ మాట్లాడలేదు. మేము చూశాము. బ్రహ్మదేవుని కోరికపై "పుష్కర్ సరస్సు" వెలసినదట. ఆతీరాన "పుష్కర్" అనే పుణ్యక్షేత్రంలో అరుదైన బ్రహ్మ దేవాలయం అందర్నీ ఆకరిస్తోంది.

రాజస్థానీయులు కళాప్రియులు. ప్రతి ఇల్లూ కళానిలయంగానే అనిపిస్తుంది. ముఖ్యంగా చిత్రకళలో చాలామందికి అంతోఇంతో ప్రవేశ ముంటుంది. విద్యార్థులు సెలవులలో వస్త్రాలపై పూలు, పక్షులు ప్రకృతి దృశ్యాలు చిత్రించి, ధనం సంపాదించుకొంటారు. వృద్ధులు సైతం తీరికవేళలలో చిత్రాలు గీసి, ఎంబ్రాయిడరీ చేసి, కుటుంబానికి సహాయపడతారు. మన శోభ యింటి ప్రక్కనే వుంటున్న "సత్యదేవ్" మంచి చిత్రకారులనీ, ఎన్నో చిత్రాలు వారింట్లో వున్నాయనీ చెప్పగా అపర్ణ ఆసక్తి చూపడంవలన మేము వెళ్ళి పరిచయం చేసుకున్నాము. వారి చిత్రాలను గురించి మా కుతూహలం గమనించగానే ఆవృద్ధుని ముఖం ఆనందంతో వెలిగింది. "చిన్నప్పటినుండి నాకు చిత్రాలు వేయడమంటే చాలా ఉత్సాహం. మానాన్నగారినుండి ప్రాప్తించిన కళ అది. ఈమధ్యదాకా ఎన్నో బొమ్మలు గీసాను. కాని ధనం పెట్టుబడి పెట్టి, మార్కెటుతో పోటీపడి లాభం పొందలేకపోయాను. ఎంతో శ్రమకోర్చి

సృష్టించిన నా చిత్రాలన్నీ పెట్టెల్లో మగ్గుతున్నాయి. కనీసం మీరు చూస్తానంటున్నారు అదే చాలు". సత్యదేవ్ గారు కళ్ళు తుడుచుకున్నారు. ఆయన మనుమరాళ్ళిద్దరూ వెళ్ళి, నాలుగు అట్ట పెట్టెలలో భద్రపరచపడిన పెయింటుగులను బల్లపై పేర్చారు. మాకాశ్చర్యం కలిగింది. ఎంతో మంచి ప్రకృతి దృశ్యాలు రాధాకృష్ణుల రాసకేళి, సీతారాముల కల్యాణం ఇంకా ఎన్నో చిత్రాలు మాకెదురుగా పేర్చి వున్నాయి! అపర్ణ చటుక్కున బృందావనంలో నాట్యం చేస్తున్న వేణుగోపాలుని చిత్రం, వీణాపాణి శారదాదేవి చిత్రం తీసి పట్టుకొని "ఈరెండూ నాకు నచ్చాయి. మీరు ఖరీదు చెప్తే తీసుకుంటాము". అంది. సత్యదేవ్ చిన్నగా నిట్టూర్చి, తప్పకుండా తీసుకోండి. సంతోషంగా మీరెంతిచ్చినా అదే పదివేలు. నామనుమరాళ్ళిద్దరూ తండ్రిలేని పిల్లలు. నేను వివాహాలు చేసి పంపాలి. మీరిచ్చిన సొమ్ము పారితోషికంగా భావిస్తాను". మాకు వారిమీద గౌరవం పెరిగింది. వెయ్యిరూపాయలిచ్చి అవి తీసుకుని, సెలవు తీసుకున్నాము. ఇంటిల్లపాదీ సంతోషించారు. ఆ ముందురోజు షాపుల్లో ఇలాంటి చిత్రాలకు రెండు రెట్లు ధరలు చెప్పారు". అపర్ణ వెళ్ళి రెండు పటాలను అందరికీ చూపించగా అంతా మెచ్చుకున్నారు.

విజయలక్ష్మి కాసేపు ఆలోచించి "ఇంత చక్కని కళాఖండాలకు పేదరికంవల్ల ఎంత వచ్చినా సంతోషిస్తున్నాడు. పాపం ఆ వృద్ధ చిత్రకారుడు. ఇలాంటి కళాకారులకిచ్చే ప్రోత్సాహం కళాసరస్వతిని పూజించడమే అవుతుంది". అవును విజయా, నీ మాటలు నిజం. ఆప్రోత్సాహం మనమే యివ్వవచ్చును కదా! కొన్ని చిత్రాలను తీసుకొని, వారికి సహాయం చేద్దాము. బంధుమిత్రులయింట జరిగే వివాహాలు, గృహప్రవేశాలవంటి శుభకార్యాలకు మనం అప్పటికప్పుడు ఏవేవో కొని యిచ్చేస్తూంటాము. ఇలాంటి బహుమతులు ఇళ్ళకు శోభనివ్వడమేకాక చిరకాలం గుర్తుగా వుంటాయి". స్నేహితురాళ్ళ ప్రతిపాదన శాంతమ్మకెంతో నచ్చింది. మిగతావారంతా కూడా ఆమోదించారు. "అయితే నేను రేపే సత్యదేవ్ గారికి వారి చిత్రాలని పంపమని ఉత్తరం రాస్తాను. మనమందరం కావలిసినవి తీసుకుందాము. ఈ ట్రిప్ వలన మాకు పుణ్యం, పురుషార్థం కలిసివచ్చాయి! కుటుంబానికి సంతోషం కలిగించిన తృప్తి మిగులుతుంది". రత్నమ్మగారిచ్చిన కాఫీ ఫలహారాలు సేవించి, కాసేపు మాట్లాడుకొని అతిథులంతా సెలవు తీసుకున్నారు. శారదమాత పటాన్ని పూజామందిరంలో తగిలించి, శాంతమ్మ దీపారాధన చేసారు. "జయజయజయ శారదా సర్వకళావిశారదా"అని చిన్నగా పాడుకుంటూ పూలమాలవేశారు. ఓం తత్ సత్. సర్వేజనా సుఖినోభవన్తు.

# సన్మానం

వేదోద్ధరణకు విష్ణువు
అలనాడావిర్భవించె,
ఇలనాడీ పాశ్చాత్యుల కా
వేద ప్రభ రుచి చూపగ,
వచ్చినావు ఈమెరకకు,
ఇరువది వత్సరములకు ముందు.

కూనపులి వంశోద్భవుడవు
సత్య, హైమవతుల అనుంగు పుత్రుడవు
గురువర, చలపతి శర్మా! ఇదే నీకు
వినయముతో చేమోడ్పుల, శిష్య గణం
సలుపు ఘన సత్కారం.

వేదమును అభ్యసించుట
అందున, సుస్వర, గంభీరముగా
అసంభవము, పలు జనులకు,
అయినను దృఢ నిశ్చయముతో
వేదాధ్యయనం సలిపితివి నీవు
కృష్ణయజుర్వేద ఘన పాఠీ.

జీవిత గ్రంథపు పుటలను
ఒకింతగ వెనుతిప్పి చూడ,
సాధించిన విజయాలే
పలుచోట్ల నాట్యమాడు,
ఘన కీర్తి! అచార్య దేవ
ఇదే మా వీడ్కోలు.

దినకరకుల భూషణుండు
రాఘవుడు చిరకాలం
శ్రీగంటను కృప చూపగ
ధన్యతను పొందుమయ్యా
చలపతి రాయ.

- రాధిక శాస్త్రి

This page is sponsored by Livingston Pediatrics

## వేసవిలో ఓ రోజు

ప్రభాతం గోరింట రంగును అద్దుకుంది
మందారంలా ఉదయించిన సూర్యుడు
విచ్చిన మొగలిపూవులా నవ్వుతూ
అంతలోనే వ్రజాల కిరణాల్ని వెదజల్లాడు
ముళ్ళపొదలాంటి మధ్యాహ్నం
బూడిదరంగు బద్దకాన్ని కప్పుకుంది.
విసుగ్గా తిరుగుతున్న ఫాన్
వేడిగాలిని చిమ్ముతుంది.
పేటియోలో పిట్టగోడ మీద
దాహం తో నోరు తెరిచిన వానపిచ్చుక
పక్కింట్లో గోడ గడియారం కొట్టే
గంటలను లెక్కపెడుతుంది.
మెట్ల మీద కుండీ లో చంద్రకాంత
నా లాగే ఓపికగా
కెంపు వన్నెల సాయంత్రం కోసం
ఎదురు చూస్తుంది.

-- వైదేహి శశిధర్

## ప్రతీచి ప్రేమ గీతాలు

భక్తి కలదోయీ
నీ యందే ప్రేమ కలదు
వలపు కలదోయి
నీ తలపు కలదు

చెమ్మ కలదోయి
కన్నులను గుండెలను
ఆరని చెలమ కలదు

కన్ను విప్పుట ఎట్లు
కన్ను మూయుట ఎట్లు
ప్రేముడిని కన్నులను
నీరు వాగై కలదు

మనసు ఉనికిని చేసి
పూజించితిని స్వామి
చిత్తముండుట చేత
ఊహించితిని నిన్ను

-- శారదపూర్ణ శొంఠి


Livingston Pediatrics
*You are our top priority!*

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



**Dr. Ramalakshmi Yeramilli, MD**
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

New Patients Welcome!

We handle the health care needs of infants, children and adolescents.

**732-246-7171**
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla español, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances

www.livingstonpediatrics.com

Dentistry For All Ages

Family Dentist

Member of ADA & NJDA

# Madhavi V. Kadiyala D.D.S.

General & Cosmetic Dentist

## DENTAL ILLUMINATIONS

660 Princeton Meadows Shopping Center
Plainsboro Road, Plainsboro, NJ 08536
(Next to Asian Food Market)

***Modern Facility With State Of The Art Equipment***

**Digital Radiography:** Fast & Safe X-rays With Less Radiation

**Preventative Care:** *Oral Hygiene, Sealants, Fluoride & Bad Breath (Halitosis) Treatment*

**Oral Surgery:** Surgical & Non-Surgical Extractions

**Endodontic Therapy:** *One Visit Root Canals Using Rotary Prosystem for Speed & Accuracy*

**Periodontal Therapy:** Soft Tissue Management with Prodentec Ultrasound Scalers

**Prosthetic Dentistry:** Metal Free Partials, Complete Dentures & Night Guards

**Cosmetic Dentistry:** *Teeth Whitening (In Office & Take Home Bleaching Products), Old Metal Fillings Replaced with White (Non-Mercury) Restorations, Bonding, Veneers, Porcelain Crowns & Bridges*

- **Affordable Quality Dental Care For Entire Family**
- **Special Courtesy For Patients Without Insurance**
- **Gentle Care for Sensitive Patients**
- **Personalized Care for All Ages**
- **Most Insurance Plans Accepted**
- **Senior Citizens Discount**

## New Patients Welcome

Emergency, Evening & Weekend Appointments Available

# 609-275-9688

***Picture Is Worth a Thousand Words But Your Smile is Worth Much More***

# తరంగాలు - తారతమ్యాలు

డాక్టర్ సుదర్శన్ రాజ్
టొరోంటో, కెనడా

శ్రీ లక్ష్మి వచ్చి "తాతయ్యగారూ, తాతయ్యగారూ" అంటూ తలుపు కొట్టింది. పూజ, ధ్యానం ముగించి, కాఫీ త్రాగి ఏదో పుస్తకం చదువుకుంటున్న రామనాథంగారు వచ్చి తలుపు తీశారు. "రామ్మా, బేబీ" అంటూ శ్రీలక్ష్మిని ఆహ్వానించారు. ఆదివారం ఉదయం. దాదాపు పదిన్నర అయింది.

"మాఅమ్మ ఏదోపూజచేసి ప్రసాదంగా చక్రపొంగలిచేసి తాతయ్యగారింట్లో ఇచ్చిరా అని కొంత పంపింది" అంటూ చేతిలోనున్న ప్లాస్టిక్ డబ్బా ఇచ్చింది.

"రమా! బేబి ఏమిటో పట్టుకొచ్చింది, చూడు" అంటూ భార్యని పిలిచారు రామనాథంగారు.

"రా, కూర్చో తల్లీ, తాతయ్యకో అష్టపదో, తరంగమో వినిపిస్తావా? లేక వెంటనేవెళ్ళిపోవాలా? అంటూ కూర్చున్నారు రామనాథం.

పర్వాలేదు, తాతయ్యగారూ, తప్పకుండా పాడతాను". అంది గొంతు సవిరించుకుంటూ శ్రీలక్ష్మి.

శ్రీలక్ష్మికి 12సంవత్సర ములవయస్సు. రామనాథంగారింటిపైన డాబాలో అద్దెకుంటున్నారు ఆమె తల్లిదండ్రులు. చిన్నప్పటినుంచీ సంగీతము నేర్పించడంవల్ల పన్నెండేళ్ళకే 'సంగీతకచేరీ' ఇచ్చే సామర్థ్యం వచ్చింది శ్రీలక్ష్మికి.

రామనాథంగారు విశ్వవిద్యాలయములో 'ఫిలాసఫీ' ప్రొఫెసరుచేసి రిటైరయి, ఉన్న ఇద్దరు కొడుకులు విదేశాలలో ఉన్నా తను మాత్రం మాతృదేశం వదలనని కాకినాడలో స్థిరపడ్డారు. ఎంత మంది పిల్లలుంటేనేమి చివరికాలంలో ఎవరిసంగతి వారు చూసుకోక తప్పదు. వయస్సు 63 సంవత్సరాలు. రమగారికి ఆయనకూ పదమూడేళ్ళు తేడా. పాతకాలం పెళ్ళిళ్ళంతే. శ్రీలక్ష్మిని స్వంతమనుమరాలికంటే ఎక్కువ ప్రేమగా చూసుకుంటారు. ఆ అమ్మాయి పాట లంటే వారిద్దరికీ ప్రాణం.

"ధీరసమీరే" పాడమంటారా,తాతయ్యగారూ?" అంతకంటేనా? పాడమ్మా".

పాట పాడటం మొదలు పెట్టింది శ్రీలక్ష్మి. పాట మధ్యలో ఉండగా సుందరంగారు తలుపు కొట్టటం, రామనాథంగారు తలుపుతీసి చప్పుడు చెయ్యవద్దన్నట్లు నోటిముందు వ్రేలుపెట్టుకొని ఆహ్వానించి, కూర్చోమన్నట్లుగా సౌజ్ఞ చేశారు. సుందరంగారు బుద్ధిమంతునిలా కూర్చున్నారు.

సుందరంగారుకూడా రామనాథంగారి సమవయస్కులు. ప్లీడరుగుమాస్తాగా పనిచేస్తుంటారు. లక్కీబిక్కిపెట్టి, లావాదేవీలలో ఇరికించి, చివరికి గెలిపించే ఉపాయాలుచెప్పే సామర్థ్యంవల్ల తనుపనిచేసే ప్లీడరుగారికంటే ఆదాయం ఈయనకే ఎక్కువ. అందువల్లనే కూతురికి ఏన్నోలక్షలు కట్నం ఇచ్చి జమిందారీసంబంధం చేపట్టేడు. తనకున్న రెండిళ్ళలో ఒక ఇల్లు ఆకూతురికి వ్రాసిచ్చేశాడు. మిగిలింది తనభార్యా, తనూ. ఖాళీదొరికినప్పుడల్లా రామనాథంగారింటికిరావడం, పిచ్చాపాటీ మాట్లాడడం అలవాటు. ఏనాటినుంచో వారిద్దరికీ పరిచయం. రామనాథంగారువిశ్వవిద్యాలయమునుంచి రిటైరయి కాకినాడలో స్థిరపడగానే మళ్ళీ పాతస్నేహం మొదలైంది.

పాటముగియగానే, శభాష్, చాలా బాగా పాడావమ్మా" అన్నారు సుందరంగారు.

"బేబీ, నీకు సంగీతలక్ష్మి అని పేరుపెట్టాల్సిందమ్మా, శ్రీలక్ష్మికంటేను" అన్నారు, ప్రేమతో రామనాథంగారు.

"బేబీ", ఒక్కతరంగం పాడతావా? " అన్నారు, సుందరం గారు (తనకి కూడా సంగీతంలో ఏదో ప్రవేశమున్నట్లు).

"తరంగాలు - తారతమ్యాలు" అన్నారు రామనాథంగారు.

"అయితే ఇవాళ 'టాపిక్' అదా?" అన్నారు సుందరంగారు.

"అది తర్వాతచూద్దాం. ముందు బేబీని ఒక తరంగం పాడనియ్యండి" అన్నారు, రామనాథంగారు.

"క్షేమం కురు సతతం గోపాల మమ..." అని ప్రారంభించింది బేబి. కొద్ది నిముషాలలో 'నిజ నారాయణతీర్థ - నిత్యానందబాల (క్షేమం) అని ముగించబోతోంది.

ఏదో తరంగం, తరంగం అనడం విన్నాముకాని, 'నారాయణతీర్థ' వ్రాసారని తెలియదు" అని తన అవివేకాన్ని ఒప్పుకున్నారు సుందరంగారు.

"అవునండీ, నారాయనతీర్థే వ్రాశారు. ఆయన మన తెలుగువాడు, మీకుతెలుసా?" అన్నారు రామనాథంగారు.

"అలానా, తెలియదండీ. తెలుగువాడంటే ఏ ఊరాయన? ఆయన చరిత్ర ఏమిటి? 'టూకీ' గా చెప్తారా" సుందరంగారి 'రిక్వెస్టు'.

అడిగినదే తడవుగా ప్రారంభించేరు రామ నాథంగారు. "తీర్థనారాయణులవారి స్వీయనామం తెలియదు. ఆయన సన్యాసాశ్రయము స్వీకరించిన తర్వాత మార్చుకున్న పేరు. వీరు స్మార్త బ్రాహ్మణులు. వీరిపూర్వీకులు విజయనగరములో నుండిన పండితవంశీయులు. తర్వాత తంజావూరు తరలినట్లు తెలుస్తోంది. వారికి శివ రామానందతీర్థ అను 'యతి' గారు ఉపదేశించారుట. అందువల్ల ఈయన పేరులో కూడా'తీర్థ' అని వచ్చింది."

"అసలు తరంగాలు అంటే ఏమిటి?" అంటూ ఒక ప్రశ్న వేశారు సుందరంగారు.

"సంగీతదృష్టిలో అడుగుతున్నారా? లేక వేదాంత ధోరణిలో అడుగుతున్నారా?" అని ప్రశ్నవేశారు రామనాథంగారు.

"వేదాంతదృష్టికూడా ఒకటుందేమిటి? సంగీతం గురించే అడుగుతున్నాను" అన్నారు సుందరంగారు.

"శ్రీతీర్థనారాయణులవారి సంగీత నాటకమగు 'శ్రీకృష్ణ లీలాతరంగిణి' లోని రచనలన్నిటినీ 'తరంగాలు' అంటారు. తరంగాల భాష సంస్కృతము. ఈనాటకములో 12 భాగాలున్నాయి. శ్రీకృష్ణలీలలతో ప్రారంభించి, రుక్మిణీ కల్యాణంతో ముగియబడ్డాయి. శ్రీకృష్ణలీలాతరంగిణి మహత్యం ఏమిటో తెలుసా? " అన్నారు రామనాథంగారు.

"ఏమిటి మాస్టారూ? చెప్పండి -కుతూహలంతో అడిగేరు సుందరంగారు. (రామనాథంగారిని మేష్టారు అని, బావ గారూ అని, ప్రొఫెసరుగారూ అని, కోపమొస్తే పప్పుచారుగారూ అని, సంబోధిస్తూంటారు సుందరంగారు.)

"వరాహపురి వేంకటేశ్వరస్వామి సన్నిధిలో నృత్యనాటిక జరుపుచున్నపుడు, ఈ కృష్ణలీలాతరంగిణిని ముగించినతోడనే తీర్థనారాయణులవారికి వధూవరుల్లాగ రుక్మిణి, శ్రీకృష్ణుల దర్శనం లభించిందిట" ఎంత అదృష్టవంతుడో ఆయన అన్నారు రామనాథంగారు.

"నిజంగా అదృష్టమంటే ఆయనదే. ఐతే ఈయన ఏశతాబ్ది వారు?" - సుందరంగారిప్రశ్న.

"వీరు 17వ శతాబ్దంలో ఉన్నట్లు తెలుస్తోంది" - రామనాథం గారి సమాధానం.

"శ్రీకృష్ణలీలాతరంగిణి రచించారంటే తీర్థనారాయణులవారు కృష్ణభక్తులై ఉండాలి. వీరింకా ఏమైనా రచించారా?" మరొక 'డౌట్' వెల్లడి చేశారు సుందరంగారు.

"పారిజాతాపహరణం అన్న మరో తెలుగు నాట కాన్ని కూడా రచించేరు. మన పండగదినాల్లో పాడే భజనల్లో అష్టపదులు, తరంగాలు పాడటం ప్రతీతి. జయదేవుడు, తీర్థనారాయణులు ఒకే వ్యక్తి అని కూడా అంటారు"- ఇంకా ఏదో చెప్పబోతున్నారు రామనాథంగారు.

"ఇదుగో ఒకకప్పు కాఫీ త్రాగండి" అంటూ ఒకకప్పు సుందరంగారికీ, మరోకప్పు రామనాథానికి ఇచ్చింది, రామనాథంగారి శ్రీమతి రమ.

"వదినగారూ, అమ్మాయి, కుటుంబమూ కులాసానా? " అని ఆమె సుందరం గారిని కుశలప్రశ్న వేశారు.

"నేనింక వెళ్తాను, తాతయ్యగారూ", అంటూ లేచింది శ్రీలక్ష్మి.

"మంచిది. వెళ్ళిరా. అమ్మకి ధన్యవాదాలు చెప్పు చక్రపొంగలికి" అంటూ కళ్ళజోడు సర్దుకున్నారు రామనాథంగారు.

సుందరం: ఇందాక 'తరంగాలు ' ఆధ్యాత్మికంగా చెప్పాలా అని అడిగేరు. అదేమిటో కాస్తవివరిస్తారా?

రామనాథం: ఆ 'టాపిక్' ఒక అగాధం. నాకుటే మాట్లాడ్డానికి ఎవరైనావస్తే చాలని చూస్తాను, కాబట్టి బోలెడు 'టైమ్', మరి మీకో?

సుందరం: ఇవాళ ఆదివారంకదండీ. అంత కొంపమునిగే పనులేమీ లేవు. నేను బయటికివెళ్తే భలానా 'టైమ్' కి వస్తానని చెప్పే అలవాటు లేదుకాబట్టి, మా ఆవిడ కనిపెట్టుకు కూర్చోదు. కాబట్టి నాకూ టైముంది చెప్పండి.

"అయితే అన్నయ్యగారూ, మీరిక్కడే భోజనం చేద్దురు గాని" అని వద్దన్నా వినిపించుకోకుండా వంటింట్లోకి వెళ్ళిపోయింది రమగారు (ఎవరికైనా వండిపెట్టాలంటే మహాసరదా ఆమెకు.)

రామనాథంగారు కుతూహలంతో ప్రారంభించారు. "తరంగాలు" అంటే ఒక వస్తువు కదలిక మూలాన ఏర్పడే అలలు అనవచ్చు. వీటినే 'కంపనాలు ', 'వణుకులు ' మొదలైన పదాలుగా వ్యవహరించవచ్చు. ఆంగ్లంలో వీటినే '*vibrations*' అంటారు. ఈతరంగాలు ముఖ్యంగా మూడురకాలు. భౌతికం (*physical*), మానసికం (*mental*), ఐహికం (*spiritual*) గా విభజించవచ్చు.

"అంటే పి ఎం ఎస్ (*PMS*)" అన్నమాట, చిరునవ్వు నవ్వుతూ అన్నారు సుందరంగారు.

"మీరనుకునే '*syndrome*' కాదు. వయసుముదిరినా మీ జోకులు పోలేదు" - మందలించేరు రామనాథంగారు.

"ప్రతి మానవుడు తెలిసో, తెలీకో ఈతరంగాలను సదా ఉపయోగిస్తూనే ఉంటాడు. ఉదాహరణకి, కళ్ళకి స్థూల రూపంలో ఉన్న తరంగాలుంటే స్థూలరూపంలో ఉన్న వస్తువులనే అవి చూడగలుగుతాయి అవేకళ్ళతోటి ఒకే వస్తువుని సూక్ష్మదర్శినితో చూస్తేమామూలుగా కన బడనివస్తువులు కనిపిస్తాయి. అంటేకళ్ళకి సూక్ష్మతరం గాలు, లేదా నాజూకు తరంగాలు (*finer vibrations*) సూక్ష్మదర్శినిద్వారా వచ్చేయన్నమాట.

మరొక్క విషయం. మన మనుకునే ప్రతి జడపదార్థానికి 'చలనం' ఉంది. ప్రతివస్తువుకి తరం గాలుంటాయి. ఆ 'తరంగాలు' ఆడే పద్ధతినిబట్టి ఆయావస్తువుల ఆకృతి ఉంటుంది.

"ఈ పిచ్చి బ్రాహ్మడు ఏదో కోస్తున్నాడనుకుంటూ, అదేమిటి? గురువుగారూ, ప్రతి వస్తువుకి 'చలనం ' ఉందంటారు? రాళ్ళకీ, రప్పలకీ చలనం ఉందంటారా?" అని మొఖం క్వెశ్చెన్ మార్క్ పోజులో పెట్టారు.

"అసలు చలనం లేని వస్తువు లేదండీ. ఒక చిన్న రాయినే తీసుకోండి. అది కదిలినట్లుగానే కనబడదు. అది మన తరంగాలబట్టి ఉంటుంది. ఆరాతినేపొడిచేసి అతిశక్తి వంతమైన సూక్ష్మ దర్శిని క్రిందపెట్టి చూస్తే ఏం కని పిస్తుందో తెలుసా?"

సుందరం: "తెలీదు" (జేబులో ముక్కుపొడుం డబ్బాతీస్తూ)

రామనాథం: "కణాలు" (*molecules*), అణువులు, పరమాణువులు (*atoms*) - ఇంకా బలవత్తరమైన దర్శినితోచూస్తే ఆ పరమాణువులో 'ప్రోటానులు, ఎలెక్ట్రానులు, న్యూట్రానులు, మీసానులు, హెడ్రానులు వగైరాలు నిర్విరామంగా నాట్యం చేస్తూనేఉంటాయి. కాబట్టిప్రతివస్తువు వాటి తరంగాల 'రేట్' లో తిరుగుతునే ఉంటాయి. అటువంటప్పుడు రాయి కదలదు అంటే తప్పు కదా."

సుందరం: ఆ రాయి తిరుగుతుందో లేదో కాని, నాబుర్ర మాత్రం తిరుగుతోంది. కొంచెం "*simple example*" ఏమైనా ఇస్తారా?

రామనాథం: మీరు కదలకుండా పడుకున్నంత మాత్రాన, మీకు ప్రాణం లేదని చెప్పగలమా? మీరు తెలివిగా ఉన్నా, పడుకున్నా హృదయం ఆడుతోంది. రక్తప్రవాహం జరుగుతూనే ఉంటుంది. మెదడు కలలు కంటూనే ఉంటుంది. అలాగే రాతిలో ఎలక్ట్రానులు,

న్యూట్రాన్లు, కదలుతున్నాయంటే అర్ధం చేసుకోటానికి కష్టమేమిటి?

సుందరం: ఇన్నేళ్ళు పైబడ్డా, ఇంతచిన్న విషయాన్ని ఎప్పుడూ ఆలోచించలేదండీ (తప్పొప్పుకున్న ముద్దాయి పోజులో). ఐనా నేనేమైనా శాస్త్రజ్ఞుడినా? ఏదో దస్తావేజులు రాసుకుని బతికేవాడిని. ఐతే ఈమారు నుంచీ గుడికి వెళ్ళినపుడు శివలింగాన్ని ఒక జీవంలేని బండరాయిగా కాక, జీవమున్న దేముడిగా బుద్ధిగా నమస్కరిస్తాను. ఒక్క చిన్నఅనుమానం.

రామనాథం: ఏమిటది?

సుందరం: దేవుడి గుడిలో, అహ- గుడిలోనే కాదు. ఏ దేవుడి పటమైనా చూస్తే ఆ దేవుళ్ళ నెత్తిచుట్టూ తెల్లవెలుతురు చూపిస్తారెందుచేత?

రామనాథం: దానికో ఉదాహరణ చెప్పి, ఆ వెలుతురు విషయం చెప్తా. "ఎడ్గర్ కేసీ" అనే ఆయన "*psychic*" లాటివాడు. ఆయన "పారవశ్యావస్థ" (ట్రాన్స్) లో ఉన్నపుడు మహా మహా వైద్యులు కూడా కనుక్కోలేని రోగాలని కూడా చెప్పి, వాటికి ఏ మందులు వాడాలో, ఆయా మందులు ఎక్కడ దొరుకుతాయో కూడా చెప్పేవాడుట. అంటే ఆయన ఆత్మ, రోగిలో ప్రవేశించి, రోగాన్ని కనుక్కునేదన్నమాట. ఆయన తరంగాలగురించి ఇలా చెప్పాడు. - "ప్రతి వస్తువు కంపిస్తుంది (***vibrates***)". జీవం ఒక తరంగం. అలాగే మనస్సు. అలాగే ప్రతిపదార్ధము. మనలో ప్రతి ఒక్కరికీ తరంగాలు ఉంటాయి. అవి ప్రత్యేక రీతి (***rate***) లో కంపిస్తూ ఉంటాయి. ప్రతివ్యక్తికీ వేర్వేరుగా ఉంటాయి. అందుకనే వ్యక్తిగతంగా మహాపురుషుల తరంగాలు అతి సున్నిత రూపం లో (***finer state***) ఉంటాయి కాబట్టి వారి శరీరం (ముఖ్యంగా శిరస్సు) చుట్టూ ప్రకాశ వలయం (***aura***) కనిపిస్తుంది.

సుందరం: అబ్బా! ఇవన్నీ వింటూంటే నా బుఱ్ఱ తిరిగి పోతోందండీ. (ఉన్నట్టుండి, హా! హా! హాచ్ఛీ! అని పెద్ద తుమ్ము తుమ్మాడు.) వంటింట్లో రమగారు పోపు వేస్తున్నట్లుంది, మిరపకాయ ఘాటు, ఇంగువ వాసన, ఆవాల చిటపటలు - చివరకి చుయ్యిమంది.

రామనాథం: అదేమిటి, సుందరంగారూ, నేను చెప్పేదాంట్లో పదోవంతు కూడా కాలేదు. అప్పుడే అలాగంటే ఎట్లా?

సుందరం: కొంచెం తేలిగ్గా అర్ధమయ్యే సంగతేమైనా చెప్పండి.

"సరే" అని ఒక క్షణం ఆలోచించి మళ్ళీ ప్రారంభించారు రామనాథంగారు.

"**Santa Barbara, California** లో 'లూథర్ బర్బాంక్' (**Luther Burbank**) అనే ప్రఖ్యాత ఉద్యానవనస్థుడు (**Horticulturist**) ఉండేవాడు. ఆయన ప్రతిరోజు బ్రహ్మజెముడు మొక్కలు (**Cacti**) దగ్గరకు వెళ్ళి "మీకేమి హాని కలుగకుండా చూస్తాను. మీకేమీ భయంలేదు. మీకు ముళ్ళు అఖ్ఖరలేదు" అని మాట్లాడేవాడట. ఆశ్చర్యం! మూడునెలల్లో ముళ్ళన్నీ రాలిపోయి చెట్లు నున్నగా తయారయాయిట. ఆ కాక్టై తో ఆయన ప్రతిరోజూ మాట్లాడినవి ప్రేమతరంగాలు (***vibrations of Love***). పువ్వులలో ఉండే రంగు, వాసన, వాయిద్యాలనుంచి వచ్చే సంగీతం అన్నీ తరంగాల ఫలితమే.

"ఏవండోయ్, మీరిద్దరూ భోజనానికి రావచ్చు. వంట యింది." - (రమగారి ఆహ్వానం)

రామనాథం: "పదండి, సుందరంగారు, భోజనం చేసిన తర్వాత మాట్లాడుదాము".

"అబ్బ! మామిడికాయ పప్పు ఎంత బాగుందండీ, వంకాయ మెంతిపెట్టిన కూర, దొండకాయ వేపుడు, మజ్జిగ పులుసు, చిట్టిగారెలు - ఏమిటండీ, ఇన్ని చేసేసేరు?" - అన్నారు ముద్దనోట్లోపెట్టుకోకుండానే - సుందరం గారు.

రమ: ఏముంది ఇందులో ప్రత్యేకత? రోజూలాగే చేశాను. మీకు మజ్జిగపులుసు ఇష్టమనిచారుబదులు అది చేశాను.

రామనాథం: "సుందరంగారూ, మీతో అప్పుడప్పుడు వస్తూండేవాడు, వామనరావు ఎలాగున్నాడు? (వామనరావు అసలు పేరు ఏదో ఉంది. పొట్టిగా ఉండటంవల్ల రామనాథం గారిచ్చిన నామకరణం అది).

సుందరం: వాడా! ఆ జిడ్డుగాడు ఈ మధ్య కలవలేదండీ, వాడు దూరంగా ఉండటమే మంచిది. వాడిని చూస్తే నాకు వంటినిండా జెఱ్ఱులు, తేళ్ళు ప్రాకినట్లుంటుంది."

"అంటే నెగెటివ్ వైబ్రేషన్స్ (***negative vibra-tions***) "అన్న మాట" అంటూ పప్పులోకి నెయ్యి వెయ్యనా అంది రమగారు.

సుందరం: "అలా కూడా ఉంటాయా? నాకంటే రమగారికే 'సబ్జెక్టు' ఎక్కువఅర్ధమౌతున్నట్లుంది. ఎలాగైనా ప్రొఫెసర్ గారి అర్ధాంగి కదా!"

రామనాథం: "మీనుంచి వెడలే తరంగాలు, ఆతడినుంచి వచ్చే తరంగాల 'రేటు ' లో చాలా తేడా ఉందన్నమాట. అలాగే మీ చిన్నప్పుడు మీకు అతిగా ఇష్టమైన అమ్మాయి మీవేపుచూసి ఒక్క చిరునవ్వు నవ్విందనుకోండి. అవి పాజిటివ్ వైబ్రే షన్స్ (***positive vibrations***) అన్నమాట. చూసేరా ఈ తారతమ్యాలు?

ఉదాహరణకి ముప్పైమంది ఉన్న సమూహంలో ఎవరో ఒకవ్యక్తి మీకు ఆకర్షణీయం అవటం తటస్థిస్తే ఆ అపరిచిత వ్యక్తి కొద్ది కాలంలో మీకు సన్నిహితుడౌతాడు. అవి మీ ఇద్దరి తరంగాలు ఒకే స్థాయిలో ప్రవహించడంవల్ల. ప్రతివ్యక్తి చుట్టూ ఉండే వెలుతురు కిరణాలసమూహ (***auric egg***) విద్యుదయస్కాంత తరంగాలని (***electro magnetic vibrations***) సూచిస్తుంది. ఇవి ప్రతి వ్యక్తికీ వారి వారి తత్వాన్ననుసరించి వేర్వేరుగా ఉంటాయి. ఒక సమూహంలో ఉన్నప్పుడో లేక పదిమంది ఉన్న ఒకే ***elevator*** లో పయనించడం మూలానో ఒక వ్యక్తియొక్కవిద్యుదయస్కాంత తరంగాలు మరోవ్యక్తి తరంగాలలో తునకలని ఆకర్షిస్తాయి. అందువల్ల మలినం కావచ్చు. మన '***moods***' మారడానికి అవకాశం (**chance**) ఉంది. అందువల్ల రోజుకి కనీసం రెండుసార్లైనా స్నానం చేయుటం మంచిది."

సుందరం: "ఎంత చక్కగా చెప్పారండీ, మనవాళ్ళు స్నానాలు చెయ్యమంటారు కాని, ఎందుకో చెప్పరు. అయినా వాళ్ళకు తెలుస్తేగా?"

రమ: "కొంచెం కూర వెయ్యమంటారా అన్నయ్యగారూ? "

రామనాథం: "రామాయణంలో పిడకలవేటట, సీరియస్‌గా మాట్లాడుచున్నప్పుడు 'డిస్టర్బ్' చేయకు. - 'థాట్ సీక్వెన్స్' పోతుంది" — రుస రుస లాడుతూ.

"భోజనానికుండమని, కడుపునిండా భోజనం పెట్టకుండా చెప్పేది, ఏమి 'ఫిలాసఫీ' అండీ (చిరుకోపం నటిస్తూ) రమగారు.

"మా చెల్లిమీద బుసలుకొట్టకయ్యా 'పప్పుచారుగారూ'" అన్నాడు సుందరంగారు.

"పప్పుచారు లేదండీ, ఇవాళ మజ్జిగపులుసే" అంది రమగారు. - అందరూ నవ్వారు.

సుందరం, రామనాథాలు భోజనం ముగించి తొందరగావచ్చి వళ్లో కూర్చున్నారు. వీళ్ళిద్దరికీ భోజనం కంటే వాళ్ళ ***"topic" "interesting"*** గా ఉంది.

సుందరం: ఇందాక, మహాపురుషులు, దేవుళ్ళ శిరస్సు చుట్టూ ఉండే కాంతిగురించి మరికొంచెం విడమరచి చెప్తారా? అది ప్రతి మానవుడికీ కనబడదేమి?

రామనాథం: ప్రతి మానవుడిలోనూ సప్తచక్రాలు ఉంటాయి. ఇవి పద్మాకృతిలో ఉంటాయి. ఒక్కొక్క పద్మానికి రేకల సంఖ్య వేర్వేరుగా ఉంటాయి. ఈ రేకలు నిజానికి తరంగాలతీరుని, వాటి వేగాన్ని చూపిస్తాయి. అంతేకాని అవి పద్మాలు కావు, రేకలుకావు. వాటిని "మూలాధార, స్వాధిష్ఠాన, మణిపూర, అనాహత, విశుద్ధ, ఆజ్ఞ, సహస్రార" చక్రాలంటారు. ప్రాణాయామం, యోగాభ్యాసం చేస్తుంటే కొన్నాళ్ళకి ఈ మూసుకున్నచక్రాలన్నీ ఒక్కొక్కటే తలుపులు తెరుచుకున్నట్లు తెరుచుకుని మూలాధార చక్రంలో ఉండే "కుండలినీ" శక్తి 'సహస్రార చక్రం' చేరుతుంది. దాన్నే "కుండలినీని లేపడం" అంటారు. అది సాధించిన యోగులకు అనుకోకుండా కొన్ని సిద్ధులు వస్తాయి. ఆ సిద్ధులను, ఆ మహాయోగులు ప్రపంచశాంతి కొరకు ఉపయోగిస్తారు. మహాయోగులకి, దేవతలకి, ఆ వెలుతురు ***(aura)*** కనిపిస్తుంది. సిద్ధులొచ్చాయి కదా అని విఱ్ఱవీగి స్వప్రయోజనాలకు ఉపయోగించే వారికి పతనం తప్పదు."

సుందరం: "మరొక ప్రశ్న" - ఈ ప్రొఫెసరు పట్టుపడ్డాడు లే అనుకుంటూ). చరాచరవస్తువు ప్రతిదాంట్లోనూ చలనము ఉందన్నారు. అది ఎలాగ?

రామనాథం: ప్రతి వస్తువుకి ఒక తరంగపు రీతి ***(vibratory note)*** ఉంటుందని చెప్పేను కదా! అందువల్ల కొన్ని కదిలినట్లు, కొన్ని కదలనట్లు కనిపిస్తాయి చిన్న ఉదాహరణ: నీటితరంగపురీతిని కుదిస్తే ***(condensed vibrations)*** మంచు గడ్డ అవుతుంది, లేదా ఆ నీటి తరంగపురీతినే సున్నితంగా హెచ్చు ***(finer vibrations)*** చేస్తే ఆవిరవుతుంది.

సుందరంగారికి రానురాను కొంచెం అయోమయస్థితి వస్తోంది. ఎప్పుడూ వినని విశేషాలు వింటుంటే బుద్ధివికసించటం బోయి ఎక్కడో అగాధంలో పడుతున్నట్లుంది. ఆవలించి బుఱ్ఱ గోక్కుంటున్నారు. ఆయనబాధ ఒకకంటితో కనిపెడుతున్న రమగారు, రామనాథంగారి ధోరణికి "ఫుల్ స్టాప్" పెడదామన్న ఉద్దేశంతో "తీర్థనారాయణులు" గారేమయ్యారండీ? ఆయనంతటాయన మధ్యలో పారిపోయాడా, మీ వేదాంత సంభాషణ తప్పించుకుని? అని అడిగింది రమగారు.

"భలే జ్ఞాపకం చేశావు రమా, ఆయన్ని మధ్యలో వదిలేశాము" అంటూ ప్రారంభించారు రామనాథం గారు.

"తీర్థనారాయణులు చిన్నతనమందే సన్యసించేరుట. ఆశ్రమాన్ని స్వీకరించినతోడనే కొన్ని పుణ్య స్థలాలని దర్శించటం ఆనవాయితి. వారు బంధుమిత్రులవద్దశలవు తీసుకొని తీర్థ యాత్రలు చేసుకుంటూ ఆంధ్రదేశంలోని చల్లపల్లి, ముక్త్యాల సంస్థానములో కొన్ని సంవత్సరాలున్నారుట. ముక్త్యాల సంస్థానములోని వేదాద్రి నరసింహస్వామిపై కూడా రచనలు చేశారు. ఈయనకు విపరీతమైన కడుపునొప్పి ఉండేదట."

"ఎవరికి? నరసింహస్వామికా?" (ఏమి తెలియనట్లే) ఒకచొప్పదంటు ప్రశ్నవేశారు సుందరం గారు.

"కాదయ్యా, నారాయణతీర్థగారికి" అన్నాడు రామనాథం. "యాత్రకు వెళ్ళిన కడుపు నెప్పి తగ్గునని దక్షిణదేశయాత్రకు బయలుదేరారుట. తంజావూరు జిల్లాలోని "నడుక్కావేరి" అను పల్లెటూరిలో ఒక వినాయకుని గుడి ఉంటే ఒకరాత్రి అక్కడ విశ్రమించేరుట. ఆ రాత్రి కలలో వినాయకుడు కనబడి 'నీవు రేపుదయం అనుష్టానములైన వెనుక రెండు పందు లను చూతువు. వాటి ననుసరించి, అవి ఎక్కడ ఆగునో అచ్చట నీకడుపునొప్పి నివారణగును' అని చెప్పెనట"

ప్రాతఃకాలమే లేచి, వినాయకునికి పూజలొనర్చుచున్నపుడు చూడగా ఆవినాయకుని చూపుడు వేలు పందులను చూపుచుండెనట. ఇప్పటికీ ఆ వినాయకుని చూపుడువేలు పడమరవైపు చూపుతున్నట్లుగా ఉంటుందిట. దైవాజ్ఞప్రకారము ఆ వరాహములననుసరించిపోగా 'భూపతిరాజపుర' మను చోట 'కడుంగాల్' అను కాలువకు అద్దరిని ఉన్న వేంకటరమణస్వామి దేవాలయమునకెదురుగానిలచి అకస్మాత్తుగా ఆ పందులు అదృశ్యమైపోయాయిట. ఆ దేవాలయములో అడుగుపెట్టగానే ఆయనకు కడుపునెప్పి తగ్గిందట. అందువల్ల యావజ్జీవము ఆయన అక్కడే ఉండి 'శ్రీకృష్ణలీలా తరంగిణి' ని పూర్తిచేశారుట. తరువాత ఆ ఊరికి 'వరహూర్' అని, 'వరహపురి' యని పేర్లొచ్చాయిట. ఎందరో శిష్యులకి నాట్యనాటకముగా కృష్ణలీలాతంగిణి నేర్పారుట. రుక్మిణీకల్యాణం ముగింపుతో, రుక్మిణీ శ్రీకృష్ణులు, వధూవరులవలె వారికి దర్శనమిచ్చిరట. కనుక, అంతటితో వారు దానిని ముగించేరు. వారు జీవన సమాధి పొందారు.

"రమగారూ, మీపుణ్యమా అంటూ తీర్థనారాయణులవారిని జీవసమాధికి పంపేదాకా ఆయనకథ విన్నాము, ఇవాళ" - "భుక్తాయాసముతో మాంఛినిద్రొస్తోంది. ఇంటికిపోయి ఒక గంట పడుకోవాలి బావగారూ, కాని ఒక్క చివరి 'డౌట్' అడిగిపోతా" - అన్నారు సుందరం గారు.

"అడగండి" (తనూ కొంచెం కునుకుపాట్లు పడుతూ) అన్నారు రామనాథంగారు.

"కాస్త టీ త్రాగితే నిద్రతగ్గుతుంది" అంటూ టీ కప్పులందించింది రమగారు.

With Best Compliments from THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE NEW MILLENIUM

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**



826 INMAN AVE
EDISON, NJ 08820
Phone: (732) 396-4860, (732) 460-1335 Fax: (732) 396-9569
E-mail Address: thoga.viswam@nmfn.com
WEBSITE: www.nmfn.com/thogaviswam

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
  Zero Coupon Bonds

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

♦ Funding Options
Securities & CDs

**ANNUITIES**

* Fixed & Variable
  Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

సుందరంగారు: పదార్థము (*matter*) నుంచి శక్తి (*energy*)ని సృష్టిస్తాడుకదా మానవుడు. దానిని తిప్పి (*reverse*) చేసే శక్తి ఎవరికేనా ఉందా?

"ఏమివక్రబుద్ధండీ? ప్లీడరు గుమాస్తాగారి 'లిటిగేషన్' బుఱ్ఱ ఎలాపనిచేస్తోందో చూచారా? -సుందరంగార్ని 'టీజ్' చేశారు, రామనాథం గారు.

"అంటే సదరు ముద్దాయిగార్కి, అనగా మీకు దానికి సమాధానం లేదన్నమాట?" - అన్నాడు ప్రొఫెసరుగారు ఓడిపోయేరులే అనుకుంటూ సుందరంగారు.

"సుందరంగారూ, అప్పుడే తీర్పు తీర్చొద్దు. మీరు సాయిబాబాగారి భక్తులుగదా! ఆయన గాలిలోంచి విభూతి, లాకెట్టులు, ఉంగరాలు, మొదలైనవి సృష్టించడం చూడలేదా? మరి ఆయన 'శక్తినుంచి' 'పదార్థాన్ని' సృష్టించడన్న మాటేకదా?" (ఈమాత్రం మీబుఱ్ఱకి తట్టలేదా అన్నపోజులో) అడిగేరు రామనాథంగారు.

'టీ' ని జుఱ్ఱున త్రాగి, "హో అని, "ఇప్పుడనిపిస్తోంది మీరుచెప్పింతర్వాత" అన్నాడు సుందరంగారు.

"మరి ఈ విషయంలో శాస్త్రజ్ఞుల అభిప్రాయమేమిటి?" -మరో ప్రశ్న వేశారు సుందరంగారు.

రామనాథం: "ఐన్‌స్టైన్" (**Einstein**), మరికొందరు భౌతిక శాస్త్రజ్ఞులు చెప్పేదేమిటంటే - ప్రతి పదార్థము (*matter*) తక్కువ రీతిలోనున్న ఆలోచనా తరంగము (*thoughts*) అంటారు. ఏదైనా విషయం కనుక్కోవాలన్నా, ఏదైనా పదార్థాన్ని తయారుచేయాలన్నా, ముందు 'ఆలోచన' అంటూరావాలి. సాయిబాబాగారిలాంటివారికి ఏదైనా సృష్టించాలన్న ఆలోచనవస్తే చాలు - ఆ పదార్థం సిద్ధమౌతుంది..

సుందరం: సాయిబాబాగారు అవతారపురుషుడంటారుకదా! అయితే దేవుడిని మీతరంగాల 'థీయరీ' లో విశదీకరించగలరా?

రామనాథం: "ప్రతి భౌతికశరీరము" (*physical body*) చలనాలచుట్ట (*bundle of emotions*). వాటిలో వెనుక చెప్పినట్లుగా కణాలు (*molecules*), అణువులు, న్యూట్రానులు, ప్రోటానులు, ఎలెక్ట్రానులు, మీసానులు వగైరాలు నిర్విరామంగా నాట్యం చేస్తుంటాయి. వీటిసృష్టికి వెనుకనున్న మహత్తర జ్ఞానమే (*intelligence*) దేవుడు. దైవాంశసంభూతులు చెప్పేదేమిటంటే, ఈ జగత్తు (*universe*), మనశరీరము ఆ దేవునియొక్క కుదించబడ్డ విద్యుత్తరంగాలని (*condensed electrical vibrations*). లేదా, దేవునియొక్క కుదించబడ్డ ఆలోచనా తరంగాలే వివిధ రూపాలని సృష్టించేయి. విజ్ఞానశాస్త్రం (*science*) ఏమంటోంది? విద్యుచ్ఛక్తి (*electricity*) - శక్తి (*energy*) తప్ప వేరేమీకాదు. శక్తి కుదించబడ్డ విశ్వరూప చైతన్యం (*frozen cosmic consciousness*). ఈ విశ్వరూపచైతన్యమే మనకు ఇంద్రియాలద్వారా వివిధ వస్తువులను చూడడం, వాటిని అవగాహనచేసుకొనడం జరిపిస్తోంది. ఆ చైతన్యమే మన ఐహికజ్ఞానానికి (*consciousness of matter*), ఆత్మజ్ఞానానికి(*consciousness of spirit*) విచక్షణ నేర్పిస్తోంది.

"దైవ తరంగం (*cosmic vibration*) వల్లనే ఈ జగత్తు సృష్టించబడిందన్నానుగదా? ఆ దైవతరంగమే 'ఓం' శబ్దము. "ఓం' యే దైవము. అందువల్ల "ఓం' మంత్రాన్ని జపించడంవల్ల దైవాన్ని చూడగలం. ఈ 'ఓం' శబ్దతరంగాలు ఈ ప్రపంచపు వాతావరణములో ఎల్లప్పుడు ప్రవహిస్తూనే ఉన్నాయి రేడియోతరంగాలలాగ. ఆ రేడియోతరంగాలను ప్రత్యేక '*frequency band*' లో పట్టినట్లే, 'ఓం' శబ్దము మీద మనసుంచి సదా ధ్యానిస్తూ ఉంటే మన తరంగాల 'రేటు' విశ్వం లోని 'ఓం' తరంగాల 'రేటు' సమానమైనప్పుడు మనకు ఓంకారశబ్దము వినిపిస్తుంది. ఆ శబ్దానికి అలవాటుపడ్డ మహాఋషులు ఈ ఓంకార శబ్దాన్ని సదా వింటూనే ఉంటారు. వారు దైవ సమానులు. అందుకే వారు వేర్వేరు చోట్ల ఒకేసమయములో భక్తులకు దర్శనాలివ్వటం జరుగుతుంది. వారి ప్రయాణాలకు వాహనాలక్కర్లేదు."

"ప్రొఫెసర్‌గారూ, ఏదోచిన్న తరంగం గురించి అడుగుతే ఇటుతిప్పి, అటుతిప్పి, ఆత్మజ్ఞానము, దైవము, ఓంకారము దాకా లాక్కొచ్చారు. మొత్తానికి ఫిలాసఫీ ప్రొఫెసరనిపించుకున్నారు. అదిగో శ్రీలక్ష్మి మళ్ళీ ఎందుకోవస్తోంది. మంచి ఎదురు, వెళ్ళొస్తా"- బయల్దేరాడు సుందరం గారు.

"అయ్యో నామతి మరుపు మండిపోనూ, చక్రపొంగలి మాటే మరచిపోయాను. శ్రీలక్ష్మిని చూడగానే గుర్తుకొచ్చింది. అన్నయ్యగారికి పెట్టటమే మరచిపోయాను" వాపోయింది రమగారు.

ఎవరికెంత ఏది ప్రాప్తమో, ఆయనభాగం కూడా నాకు పడేయ్యి" చిరునవ్వు నవ్వుతూ అన్నారు రామనాథం గారు.

## నీవేమి దాచగలవు చిన్నీ

నీవేమి దాచ గలవు చిన్నీ?
నన్ను చూడగానే
మధ్యాహ్నంలావెలిగిపోయే
నీ మోములో
నీవేమి దాచగలవు చిన్నీ?

పరిమళ వసంతం, చల్లని శరత్తు
ఒక్కొక్క కన్నులో విడి విడిగా
ఎలా నీవు ఒలికించగలవు చిన్నీ?

వీణ సైతం పలకలేని
రాగరాగిణులను
మాటల్లో నీవు ఎలా
పలికించగలవు చిన్నీ?

— యదుకులభూషణ్

# SUBRAHMANYAM GANTI
## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

906 Oak Tree Road
Suite E
South Plainfield, NJ 07080
**(908) 822-1181**

OPEN - Monday to Saturday
Weekends & Evenings Available

By Appointment Only
Most Insurances Accepted

Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals

# సంకట్ కాల్ మే బాహర్ జానే కా మార్గ్

--వంగూరి చిట్టెన్ రాజు, హ్యూస్టన్, టెక్సస్

నేను బొంబాయిలో చదువుకునే రోజుల్లో పెళ్ళయి, హాయిగా సంసారాలు చేసుకుంటున్న ఆడ కూతుళ్ళే తప్ప పెళ్లి కుమార్తెల వయసులో ఉన్న వాళ్ళెవరూ మా కాంపస్ లో లేక శుద్ధ "డ్రయ్" గా ..అనగా ఎడారిలా ఉన్న కారణం చేతనూ, షాపింగ్ నిమిత్తమూ మా తెలుగు స్నేహితులం ముగ్గురమూ ...అనగా నేనూ, మూర్తీ, రావూ వీలున్నప్పుడల్లా పవాయ్ అనబడే మా కాంపస్ నుంచి అందమైన పార్శీ అమ్మాయిలు విహరించే కొలాబా దాకా వెళ్ళి మేం కూడా విహరించే వాళ్ళం...అప్పుడప్పుడు కేవలం సౌందర్యారధన కోసం. ముందు ఒక అర గంట విక్రోలీ అనే స్టేషన్ దాకా బస్సులో వెళ్ళి, అక్కడ నుంచి ప్రయాణం అంతా స్థానిక రైల్లో "విక్టోరియా టెర్మినస్" దాకా వెళ్ళే వాళ్ళం. దారిలో ఉన్న పదో, పదిహేనో స్టేషన్లంటిలోనూ కేవాలం పది సెకన్లు మాత్రమే ఈ రైళ్ళు ఆగేవి. ఆ పది సెకన్లలోనూ దిగే వెధవ దిగడం, ఎక్కే వెధవ ఎక్కడం, అన్నీ టక టకా జరిగిపోవాలి. కిక్కిరిసిపోయి ఉన్న ఆ రైళ్ళలో పొరపాటున ఎవడైనా గుమ్మం దగ్గర బదులు వెనకాల ఎక్కడైనా ఇరుక్కుపోయాడో, చచ్చాడే. వాడు దిగ వలసిన స్టేషన్ వస్తోందనగానే "ఉతరో, ఉతరో" అంటూ అందర్నీ వెనకాతల్నుంచీ తోసుకుంటూ నానా అవస్థా పడేవారు. మరాఠీ భాషలో "ఉతరో, ఉతరో " అంటే "దిగు, దిగు" అని అర్థం.

నా జాతకం ప్రకారం నేను ఎప్పుడు లోకల్ రైలు ఎక్కినా, అందరూ నన్ను వెనక్కి తోసేసే వారు. పైగా, ఎవడో ప్రొఫెషనల్ దొంగ జేబు కత్తిరించి నా పర్సులో ఉన్న మూడు రూపాయల నలభై పైసలూ కాజేస్తాడేమో అని ఒక చెయ్యి వెనకాల పోకెట్ మీద జిగురుతో అతికించినట్టుగా అతికించేసి, రెండో చెయ్యి తాలూకు మధ్య వేలు ముడిచి రాముల వారి బాణంలా ముల్లుగా మార్చి, నా ముందూ, రెండు పక్కల ఉన్న మరాటీ, గుజరాతీ వాళ్ళని అమాయకంగా నటిస్తూ, పొడిచి పారేస్తూ, కంపార్ట్‌మెంట్ లోపలికి దూసుకుపోయే వాణ్ణి. ఈ దూకుడు కార్యక్రమం నేనే ఒరిగినల్ గా రిసెర్చ్ చేసి కనిపెట్టాను కాబట్టి నాకు నోబుల్ ప్రయిజ్ ఖాయం అని అనుకున్నాను. కానీ సదరు గుజరాతీ మరియు మరాఠీ సోదరులూ, ఆఖరికి సోదరీమణులూ కూడా అదే టెక్నాలజీ వాడి నన్ను ఎక్కడో లోపలి దాకా తోసిపారేయడం అనేక సార్లు గమనించి నోబుల్ బహుమానం నాకు రాదని తెలుసుకున్నాను. ఒక సారి ఆ జనసందోహంలో నేను ఈ తోపుడు కార్యక్రమంలో ఒకనొక పెద్దావిడకి అనుకోకుండా నా రామబాణం, అనగా మధ్య వేలు కొంచెం ధాటీగా ఆవిడ వీపు మీద ఆనించి ముందుకు జరుగుతుండగా ఆవిడ పక్కనే ఉన్న ఆయనతో "ఈ వెధవ ఎవడో వేలుతో పొడుస్తున్నాడండీ" అని శుద్ధ తెలుగులో విన్నవించుకుంది. శ్రీవారు నాకేసి ఒక చూపు చూసి తన అర్ధాంగితో "ఈ పొట్టి వెధవ అంతకన్నా ఏంచేస్తాడులే, కంగారు పడకు" అని అభయం ఇచ్చారు. నేను ఆ డైలాగులు వినగానే అసంకల్పిత ప్రతీకార చర్యగా, అనగా ఆటోమేటిక్‌గా నా తెలుగు మొహం వాడిపోయి, నా మధ్యవేలు అనబడే ఆయుధాన్ని ఠపీమని వెనక్కి లాగేసుకున్నాను. వారితో "ఏ ఊరండీ మనది?" పరిచయం చేసుకుందామా అనే ఆలోచన అరక్షణం నా మెదడులో మెదిలి, సదరు మొగుడుగారు నేను పొట్టి వాణ్ణి అని ఎలాగా గమనించారు కాబట్టి గాట్టిగా మొట్టినా మొట్ట వచ్చును సుమా అని అనుమానం వేసి, ఆ పరిచయ కార్యక్రమం అర్జంటుగా వాయిదా వేసేసి, మరో మూలకి పారిపోయాను.

అదిగో ఆ మూలన, కంపార్ట్‌మెంట్ గోడమీద మొదటి సారిగా హిందీయో, మరాఠీయో తెలియదు కానీ "సంకట్ కాల్ మే బాహర్ జానే కా మార్గ్" అని పెద్ద అక్షరాలతో వ్రాసి ఉన్న సందేశం చదివాను. ఈ సంకట కాలం అంటే ఏమిటీ, అది అక్కడ ఎందుకు రాశారూ అని కాస్త పరిశోధించగానే అక్కడే ఇంగ్లీషులో "ఎమెర్జెన్సీ ఎక్సిట్ " అని కూడా కనపడింది. అప్పుడు నాకు స్పష్టంగా సంకట కాలం అంటే ఎమర్జెన్సీ అనియూ, బాహర్ జానేకా మార్గ్ అనగా కొంపమునిగే టైములో బయటకి పారిపోయే గుమ్మం అనియూ అర్థం అయింది. నా నూతన విజ్ఞానానికి సంతోషిస్తూ ఉండగా వెనకనించి పది టిఫినూ, మరియు లంచ్ డబ్బాలు పట్టుకున్న వీరుడొకడు "ఉతరో, ఉతరో" అంటూ నానా గొడవ చేస్తున్నాడు. నేను వాడి బారినుండి పక్కకి తప్పుకుని చూద్దును కదా, సదరు రైలు నేను దిగవలసిన స్టేషను దాటిపోయి తరవాతి స్టేషను దగ్గర అగుతోంది. "నాయనా, నేను ఉతరవలసిన స్టేషన్ ఇందాకానే వెళ్ళిపోయింది. ఇప్పుడు ఇద్దరం కలిసి ఇక్కడే ఉతరి తరిద్దాం" అని వాడి డబ్బాలతో బాటు నేనూ దిగిపోయాను. నేను దిగడం చూసి ఇందాకా నా గురించి ముచ్చటించుకున్న తెలుగు దంపతులు రైలులో ఆనందడోలాయ మానసులై ఉండడం గమనించాను. రైలు కదులుతూండగా నేను ప్లాట్‌ఫార్మ్ మీదనుంచి వాళ్ళిద్దరికీ చెయ్యి ఊపుతూ "ఏమండీ బావున్నారా, ఏ ఊరు మనది" అని అరిచాను. ఒక అరక్షణంలో పాలిపోయిన వారి మొహాలు చూసి, నా మొహం విప్పారింది.

అప్పుడు చూద్దును కదా, మా సదరు రావు, మూర్తి ఎచ్చటనూ కనపడలేదు. అనగా, వాళ్ళిద్దరూ మేము అసలు దిగవలసిన స్టేషనులో దిగిపోయారన్నమాట. లేదా, వాళ్ళు కూడా అది మిస్సయిపోయి, నేను దిగిన స్టేషనులో కూడా దిగకుండా దూసుకుపోయారన మాట. అప్పుడు నాకు అర్థమయింది నిజంగా సంకటకాలం అంటే ఏమిటో. నేను ఇక్కడ దిగినట్టు రావుకీ, మూర్తికీ ఎలా తెలియును? ఆ డిప్ప గాళ్ళు ఇద్దరూ ఎక్కడ దిగి చచ్చారో నాకు ఎలా తెలియును?

# ESTHETIC DENTAL CARE

*General, Cosmetic and Implant Dentistry*

## RAJEEV K. UPADYA, DMD

***Dedicated to Preventive and Comprehensive Restorative Treatment***
***With a Personalized Touch***

**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**

***Featuring the Latest in Technology and Techniques***

**Srinivas S. Vasireddi M.D., FACP**
**Diplomate American Board of Gastroenterology**
*Affiliated with Robert-Wood Johnson University Hospital,*
*JFK, RBMC (Old Bridge) &Bayshore Hospital*

**SPECIALIZED IN ALL**
**DIGESTIVE SYSTEM AND LIVER DISORDERS**

**Reliable Care From A Name You Can Trust**
Offering State-Of-The-Art On Site Testing

***Capsule (Camera-Pill) Endoscopy***
**Breath Tests for Lactose Intolerance & Bacterial Infections**
***Breath Tests for Ulcer Bacteria (H.Pylori)***
***Wireless Heartburn Monitoring; Gastroscopy and Colonoscopy***

**CONVENIENT HOURS DAILY**
**MONDAY - FRIDAY : 9 TO 6 PM**
**WE PARTICIPATE IN ALL PLANS**
**Web: WWW.mydoctor.com/vasireddi**

**SERVING MIDDLESEX & MONMOUTH COUNTIES**

**Tel: 732-888-4800**
**Fax: 732-888-4779**
**668 N. Beers Street, Ste. 101**
**Holmdel, NJ 07733**
**(Ext 117 off GSP)**

**Tel: 732-205-9886**
**FAX: 732-205-9887**
**Bridgepointe, Bldg. D**
**205 bridge street**
**Metuchen, NJ 08840**
**(Exit 2A off 287)**

పరిస్థితిలో నా తక్షణ కర్తవ్యం ఏమిటీ? ఇవన్నీ ఆలోచించి ఈ రోజు మన జాతకం అదోలా ఉన్న కారణం చేతనే ఈ విధంగా జరిగిందనీ, పార్సీ అమ్మాయిల సౌందర్యారాధన నేను ఒక్కడినీ చేసే ధైర్యం లేకనూ, ఒక వేళ చేసినా, మా అనుంగు మిత్రులు నన్ను చావగొట్టే అవకాశం ఉందనీ గమనించి మా కాంపెస్ కి తిరిగి వెళ్ళి పోయాను. తరవాత నుంచీ ఎప్పుడు రైలు ఎక్కినా "సంకట్ కాల్ మే బాహర్ జానే కా మార్గ్" దగ్గరే నా మకాం. ఆ కారణం చేత నేను ఎప్పుడూ ఉతర వలసిన స్టేషనులోనే ఉతరడానికి రావూ, మూర్తీ నానా అవస్థా పడేవారు.

ఇదంతా నాకు ఇప్పుడు ఎందుకు జ్ఞాపకం వచ్చిందీ అంటే ఈ మధ్య మా ఊళ్ళో ఉండే చిరకాల మిత్రులు వాళ్ళింట్లో పూజకి పిలిచారు. ఆ ప్రాంతాలలోనే మొత్తం అమెరికాలోనే సుప్రసిద్ధమైన మీనాక్షీ దేవాలయం కూడా ఉంది. బహుశా అందుకే కాబోలు అక్కడి వారందరికీ దైవ భక్తి మెండు. అంతే కాక "నువ్వు నెలకో పూజ చేస్తే మేము వారానికో వ్రతం చేస్తాం చూసుకో" అనే టైపులో అంతా పోటీలు పడి దైవభక్తిలో తరిస్తారు. ఆ రోజు పూజలో పురోహితుడు గారు, పూజా విధానమూ, దానివలన ఫలితములూ వివరిస్తూ "ఈ పూజ చేసిన వారికీ, చూసిన వారికీ, కథ విన్న వారికీ, వీడియో తీసిన వారికీ పుణ్యమే కాక, కష్టాలు వచ్చినప్పుడు సంకట కాలం నుంచి బయట పడి అవి తీరే మార్గం కనపడుతుంది" అని వివరించారు. ఇది వినగానే నాకు ముఫై సంవత్సరాల క్రితం బొంబాయిలో ఆ రోజు నాకు వచ్చిన సంకట కాలమూ, సంకట్ కాల్ మే బాహర్ జానేకా మార్గ్ అనబడే ఎమెర్జెన్సీ ఎక్సిటూ గుర్తుకొచ్చాయి.

వెంటనే ఇన్ని పూజలు చేసి ఏ విధమైన సంకట కాలం నుంచి వీళ్ళందరూ బాహర్ జానేకా మార్గ్ వెతుక్కుంటున్నారూ అని అనుమానం వచ్చి రోజు పూజకి వచ్చిన యాభై పైగా కుటుంబాలన్నింటినీ ఓర కంటితో చూశాను. తీరా చూస్తే అందులో చాలా మంది వయస్సు అరవైకి అటూ, ఇటూనూ. అందరికీ ఐదారు లక్షల డాలర్ల పైగానే బాంక్ బేలన్సులూ, పెద్ద, పెద్ద ఇళ్ళూ, బంగారం వస్తువులూ, ఖరీదైన పట్టు చీరలూ, బాగా చదువుకుని సక్సెస్ఫుల్ జీవితంలో అడుగు పెట్టిన పిల్లలూ, రేపో, మాపో పెళ్ళాడబోయే పిల్లలూ, ఇలా ఎన్ని రకాలుగా చూసినా వీళ్ళకి వచ్చిన సంకట కాలం ఏమిటో నాకు అర్థం అవలేదు.

అప్పుడు నాకు అర్థమయింది అమెరికాలో కొంత మంది తమ సంకట కాలం స్వయంకృతాపరాధం అని. ఉదాహరణకి, కేండిడేట్ నెంబర్ వన్ ఇంట్లో మొన్న పదిహేను వంకాయలు కాశాయి. కానీ ఏం పాపమో, అతని పక్కింటివాడే అయిన కేండిడేట్ నెంబర్ టూ ఇంట్లో ఇరవై వంకాయలు కాశాయి. పాపం కేండిడేట్ వన్‌కి ఎంత సంకట కాలం వచ్చిందో కదా! అందుకే ఆ రోజు స్పెషల్ పూజ చేసుకుంటున్నాడు.

అలాగే కేండిడేట్ మూడు గారికి పొరపాటున తన కొలెస్టరాల్ లెవెల్ కేండిడేట్ నెంబర్ ఫోర్ కంటే నాలుగు పాయింట్లు ఎక్కువ ఉందని తెలిసిపోయింది. అంతే ఆ వీకెండే స్పెషల్ డీలక్స్ సంకట్ కాల్ మే బాహర్ జానేకా మార్గ్ ... అనగా సత్యనారాయణ వ్రతం బాపతు.

హిందూ మతంలో ఉన్న గొప్పతనమే అది. ఎటువంటి తరహా సంకట్ కాలానికైనా ఏదో ఒక బాహర్ జానేకా మార్గ్...అనగా ఎమెర్జెన్సీ పూజ ఉంటుంది.

అమెరికాలో ఇలాటి కష్టాలు తప్ప అసలు సిసలు సంకట కాలాలు .. అనగా ఏలినాటి శని పట్టి ఇన్ స్యూరెన్స్ రేట్లు, బంగారం ఖరీదూ పెరిగిపోవడం కొంతమందికి కష్టకాలం అయితే, ఈ సాఫ్ట్‌వేర్ గాళ్ళకి ఏ ప్రాజెక్ట్ ఎప్పుడు అయిపోయి బెంచీ మీద ఎన్నాళ్ళు సెటిల్ అవుతారో తెలియకపోడం మహా సంకట కాలం. తీరా అలా మరొక ప్రాజెక్టు వెతుక్కునే రోజుల్లో సదరు భర్త ఇంట్లోనే ఉండిపోతే, అంత వరకూ సోమ వారం నుండీ శుక్ర వారం వరకూ పై ఊళ్ళలో పని చేస్తాడు కాబట్టి హాయిగా సుఖపడుతున్న ఆడంగులకి మరీ సంకట కాలం ముంచుకొచ్చినట్టు ఉంటుంది.

ఈ అమెరికాలక్షేపంలో నేను మునిగి తేలుతుండగా "ఇదిగో, రేపు పూజారి గారు పొద్దున్న ఎనిమిదింటికల్లా రెడీగా ఉంటాను, రమ్మని ఫోన్ చేశారు .. అట్టే వెర్రి వేషాలు వెయ్యక తొందరగా లేచి ఆయన్ని తీసుకురా" అని వంటిట్లోంచి ఆర్డరు వేసింది మా క్వీన్ విక్టోరియా.

"పూజరి గారా, ఎందుకూ" అన్నాను విషయం అర్థం అవక.

"ఎందుకేమిటి, నీ తలకాయ. మన అమ్మాయికి పెళ్ళి చెయ్యొద్దూ?"

"రేపు మన అమ్మాయి పెళ్ళా, రియల్లీ" నా మొహంలో రంగులు మారాయి.

మా ఇంట్లో చాలా సంగతులు నేను పట్టించుకోననీ, నా ప్రపంచంలో నేను ఉంటాననీ అందరూ అనుకున్నా, కన్యాదానం చేయడానికి నాకు కనీసం 24 గంటలైనా నోటీసు ఇవ్వకపోడం ఏం బాలేదు.

ఆ మాటే పైకి అనగానే "నీ మొహం, అమ్మాయి పెళ్ళి కాదు రేపు. దానికి అమెరికా లో పెళ్ళి సంబంధాలు చూడాలంటే మనకి కష్ట కాలం వచ్చినట్టే. అందుకే ఎందుకైనా మంచిదని నవగ్రహ శాంతి, రతీ మన్మధ పూజ, భేతాళ ప్రయోగం మొదలైనవన్నీ చేశాకే తెలుగు మేట్రిమనీలో రిజిస్టర్ చేద్దాం. అందుకూ... " అంది.

అవును సుమా, మన సొంత సంకట కాలం మన పెళ్ళితో మొదలై, అమెరికాలో మన పిల్లల పెళ్ళి టైముకి మహా సంకట కాలంలా రెచ్చి పోయి పోతుంది. అప్పుడర్థమయింది మా మిత్రులందరూ అన్ని పూజలు ఎందుకు చేస్తారో. అమెరికాలో పెళ్ళీడుకొచ్చిన పిల్లందరూ మగా, ఆడ అనే భేదం లేకుండా అందరూ బాహర్ జానేకా మార్గ్ లేని సంకటకాల కారకులే కదా.

# Global MD Services

*Security Camera's, IT, Medical Billing & More*



Lowest Prices Around!

## We specialize in:

- Security Systems installation
- Home Theater Systems installation
- Sound Systems installation
- DVR System installation
- Web Design

Free Estimates!

Quality Service!



www.globalmdservices.com

**Phone:** 732-616-5228
**Fax:** 253-660-5228
E-mail: victor.mitra@gmail.com



# Bayshore Ophthalmology, LLC

## Surekha Collur, MD, FRCS

**Board Certified Ophthalmologist**
**Fellowship Trained in Glaucoma**

**Introducing Our New Associate**

## Christopher Lutz, OD

**Therapeutic Optometrist**

**CATARACT * GLAUCOMA * EYELIDS**
**LASIK/PRK * MULTIFOCAL LENS IMPLANTS**
**Visit Our Onsite Optical Shop**
**Payment Plans for Lasik**
**Evening Hours and Saturdays**
**www.bayshoreophthalmology.com**
**721 North Beers Street, Holmdel (732) 264-6464**
**620 Shrewbury Ave, Tinton Falls (732) 842-2288**

# మెఱుపులు : "క్యూ"

- వేమూరి వేంకట రామనాథం

ఈ మధ్య నేను ఇండియా వెళ్ళినప్పుడు గమనించిన అనేక పరిస్థితులలో "క్యూ" అన్నది ఒకటి. ఇది చాల నాళ్ళుగా ఉన్నదే అనుకుంటాను. కాని దాని "అమలు"లో ఉన్న ఇబ్బందులను కొంత వివరంగా విచారించి, యీ వ్యాసం వ్రాయవలెననిపించింది.

"క్యూ" అనగా ఒక వసతి కోసం - అది కోరిన పెక్కురు ఒక వరుసలో ఉండటం. ముందున్న వానికి ఆవసతి ముందు దక్కుతుంది, తరవాత అతని వెనుక నున్నవానికి; ఈవిధంగా ఆవసతిని ఆశించివచ్చిన వారికి అది అయిపోయే వఱకు ఒక క్రమ పద్ధతిని అది అందుతుంది.

ఈ పద్ధతిలో నిజంగా ఏదోషం లేదు. కాని వాస్తవిక పరిస్థితులలో దానిలో ఎన్నో ఇంబ్బందులు గోచరిస్తున్నాయి.

ఈ "క్యూ" విధానం ఎంత విశాల పరిధిలో నేడు ఉన్నదో తెలియటానికి కొన్ని ప్రస్తత స్థితులను పేర్కొంటాను. రైలుటిక్కెట్టు కొనటానికి "క్యూ", బస్సులో ఎక్కటానికి "క్యూ", వీధిలోని ఆటోవాలాలకు, సర్టిఫికెట్ల కోసం "క్యూ", పిల్లలకు పరీక్ష దరఖాస్తుల కోసం "క్యూ", రిజిస్టర్డ్ పోస్టు మొదలయిన పనులు చేయించుకొనటానికి పోస్టు ఆఫీసులో "క్యూ", ఆసుపత్రిలో పురుడు పోసుకొనటానికి వచ్చిన నిండు గర్భిణులకు దీర్ఘమైన "క్యూ". ఇలా చెప్పుకు పోవచ్చు గాని, యీ అంశాల మీద మన తెలుగు దిన పత్రికలలో ప్రచురించ బడే వార్తలు గుండెల నదలించేట్లు ఉన్నాయి. "ఈనాడు" పత్రిక డిసెంబరు 20, 2005 నాడు (ఆరవ పుటలో): ఒక నిండు గర్భిణి ఆరు గంటలకు ఉదయం ఆసుపత్రికి వచ్చిందట. అక్కడ సిబ్బంది పైసలు తీసికొని వెనుక వచ్చిన వారిని ముందు పంపిస్తున్నారు. కళ్ళు తిరుగుతున్నాయన్నా పట్టించుకోలేదు - అన్న ఆమెక్షోభ "ఈనాడు" ప్రచురించింది.

నేను హైదరాబాదు నుండి విజయవాడకు రైలు మీద పోవలసి టిక్కెట్టు తెమ్మని నామిత్రుడొకడిని కోరాను. ప్రయాణం సుమారు వారంరోజుల అనంతరం. అతడు సరేనన్నాడు గాని నాలుగైదు రోజులు నాటిక్కెట్టు తీసుకు రాలేదు. ప్రయాణం దగ్గఱ అవుతున్న దని నేను గందరగోళంచేసేసరికి, "ఫరవాలేదు లెండీ" అని దగ్గఱ ఉన్న ఒక ఏజెంటు షాపుకు వెళ్ళాడు. అతడు కూడ "తప్పక దొరుకుతుంది లెండీ" అని మఱొక రోజు గడిపాడు. ఇక వేచి యుండటం మంచిది కాదని నామిత్రుడిని పరువెత్తించాను తన ఏజెంటు స్నేహితుని దగ్గఱకు. సరే, ఒక టిక్కెట్టు ఇచ్చాడతడు. కాని 20 రూపాయలు ఎక్కువ అయింది. ఏమంటే తన మామూలు కమిషను అది కాక ఈ మారు చాల ఎద్దడిగా ఉంది, అందువలన కొంచెం ప్రత్యేక ఆకర్షణ కల్పించవలసి వచ్చింది -- అన్నాడట; చూశావా, నీవు రైల్వే స్టేషనుకు పోయికొంటే ---- అని నేను వాక్యం పూర్తి చేసేలోగానే, నామిత్రుడన్నాడు, "చూడండి నేను స్టేషనుకు నాలుగు మైళ్ళు నా మోటారు సైకిలు మీద పోవాలి, అక్కడ దాని పార్కింగుకు ఖర్చు అవుతుంది. పైగా అక్కడ ఉన్న "క్యూ" చూస్తే మీకు హడలు పుడుతుంది. నాకు, ప్రొద్దున వెడితే, మధ్యాహ్నం ఏ రెండు గంటలకోకాని టిక్కెట్టు దొరకదు." నేను ఆశ్చర్యంతో వింటుంటే, అతను అన్నాడు, "చివరకు టిక్కెట్టు ఉందంటాడో లేక ఆరోజు ఆరైలుకు లేదంటాడో!" నేనింకా ఆశ్చర్యంతో తెల్లమొగం వేస్తే, అతడు అన్నాడు" ఆఏజెంటు ఉన్నాడే, వాడు ఎలాగో టిక్కెట్టు పుట్టిస్తాడు. అందుకని ---" నేను బిగ్గరగా నవ్వి, "నీ సూక్ష్మ బుద్ధికి ధన్యవాదాలయ్యా. నాకిది అంతబాగా తెలిసేది కాదు" అన్నాను. నా ప్రక్కనున్న ఒక N.R.I. మిత్రుడన్నాడు: ఈ దేహ్రశమ తగ్గించుకునే మార్గం ఒకటి ఉంది. ఈ-సేవ సెంటర్ ద్వారానో, ఆన్ లైన్ లోనో టిక్కెట్టు బుక్ చేసికోవచ్చును. కాని, "కంప్యూటర్ లో సర్వర్ స్లో అయిందనో, సిష్టం ఖరాబు అయిందనో" మీకు సమాధానం రావచ్చు. మళ్ళా మొదటికే, గానుగ ఎద్దులాగా వెళ్ళి కనుక్కోవాలి. ("ఈనాడు" - పైన చెప్పిన పేజీ చూడండి.)

"క్యూ" పద్ధతి నిజానికి మంచిదే; ఒకరి కన్న ఎక్కువ మంది ఒకే వసతి కోసం తాపత్రయ పడే పరిస్థితిలో ఇది తప్పదు. అయితే ఆ"క్యూ" పద్ధతిని విశదీకరించటంలో సంస్థ యొక్క పరిపక్వత తెల్లమవుతుంది. వచ్చే జనాన్ని ఒక సరస విధానంలో విభజీకరించటం ఒక సాధారాణ సూత్రం; ఇది పరిగణిస్తే ప్రతి "క్యూ" (వెనుకటి రోజుల గుంటూరు) చేంతాడంత పొడవున ఉండటం తగ్గుతుంది. విభజన ఎలా అంటారా? అనేక మార్గాలున్నాయి. స్థానిక పరిస్థితులను బట్టి ఏదో ఒకటి అవలంబించవచ్చు. ABC లేక కగచ ...... అక్షరాలతో పేర్లు మొదలయిన వారు ఒక వరసను, మిగతా అక్షరాల గ్రూపులతో పేరు గలవారు ఇతర పంక్తులలోను నిల్చొన వలెనన్న సూక్ష్మ విధానం కొంతపని చేస్తుంది. అయితే, ఏ ఎల్క్టిసిటీ బిల్లుల ఆఫీసులోనో తప్ప -- రైలు టిక్కెట్లు అమ్మే కిటికీల యొద్ద కొనుదారులు చెప్పిన పేర్లను పరిశీలించే, పరీక్షించే అవకాశం ఉండదు. ఈ పద్ధతి ప్రధానంగా "క్యూ" సభ్యుల నిజాయితీ మీద ఆధారపడి ఉంటుంది. పైగాఒక వ్యక్తికి గల పొడుగాటి పేరులో ఏ అక్షరం తీసికోవాలో నిర్ధారణ కాక, "సమయానికి తగు" అక్షరం వాడుకుంటారు కూడ.

THIS PAGE IS SPONSORED BY VENKAIAH DAMA

# VENKAIAH DAMA MS PE. CLU. ChFC

143-02 45th AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

**(In Financial Services since 1976)**



**TAX SAVINGS and/or DEFERRALS**

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES

మఱొక విభజన సూత్రం - ఉ: ఎల్క్ట్రిసిటీ బిల్లులు కట్టే వారి విషయంలో - "ఫలానా వార్డులలో వారు ఫలానా రోజులలో ఫలానా గంటల మధ్య రావాలి" అని నిర్ధారణ చేస్తే "క్యూ" ఒక విధంగా కొంత పరిమితమవుతుంది.

ఇంకొక పద్ధతి: మగవారొక ప్రక్క, ఆడువారు మఱొక ప్రక్క, అనటం. అలాగే వృద్ధులకొక ప్రత్యేకమైన వరుస ఏర్పరచటం. (అయితే వయోవృద్ధు లెవరో తేల్చటం కొన్ని సందర్భాలలో అంత సులభం కాక పోవచ్చు.

ఈ విధంగా ఏదో ఒక సూత్రం మీద ఒక్కొక్క "క్యూ" యొక్క పొడవును తగ్గించవచ్చు. అత్యవసర పరిస్థితులలో చిక్కుకున్న వారికి మాత్రం మఱొక ప్రత్యేకమైన "క్యూ" ఏర్పరచుకోవచ్చును. అయితే అది హనుమంతుని తోకలాగా పెరిగే అవకాశం ఉంది. ఎందుకంటే ఎవరికి వారి పరిస్థితి "అత్యవసర" మైనదే ఫలితం, కథ మొదటికి వస్తుంది.

ఇక ఇంతకన్న ప్రధానమైన విషయానికి వద్దాం. "క్యూ" యే నియమాలతో నియంత్రించితే యేమి, లోపల వారి కోర్కెలు తీర్చే ఉద్యోగులు చాకచక్యంతో, చుఱుకుగా పని చేయాలి. అదే పనిగా టీ త్రాగుతూ, ప్రక్క ఉద్యోగులతోను, ఇతరులతోను కబుర్లు చెప్పుకుంటూ, స్వంత పనిలో ఆలస్యం చేయ కూడదు. ఈ "షరా" అమెరికాలో చెబితే ఉద్యోగులు నవ్వుతారు. ఎందుకంటే వారి సాధారణ ప్రవృత్తి అలాంటివి చేసి కాలం బుచ్చటం కానే కాదు - ఎక్కడో తప్ప. ఇక్కడ ఒక కిటుకు ఉంది. "అనుమానం వచ్చింది అని ఒక ఉద్యోగి కొంచెం వెలవెల వేయటంతోనే ప్రక్కనున్న వారొకరిద్దరు వానికి సాయం చేయటానికి వస్తారు. వారి "వరుసలు" అక్కడ కుమిలిపోతూ ఉంటారు. ఈ పరస్పర సహాయ దృశ్యం ఎంతోసేపు జరుగుతుందో దేవుని కెఱుక. పైగా, "ఏమండీ" అని అడిగితే "నీ విషయమేనయ్యా సరిగా ఆలోచిస్తున్నాం" అంటాడు. ఇతడు కనుక ఇంకా విసుగు చూపిస్తే, "తీసుకుపో, ఇది కుదురదు" అని ఆయన తోసి పుచ్చవచ్చు. అందువలన ఇతడు ఓర్పుతో నిల్చి ఉంటాడు. వెనుక వారు ఊర్పుతో బాధ పడుతూ ఓర్చి ఉంటారు క్యూలో కుమిలిపోతున్నవారు.

మూడవ సమస్య, పాపం ఉద్యోగులు నిజంగా చుఱుకు గా పనిచేస్తూనే ఉండవచ్చు. కాని యీరోజులలో కంప్యూటరును ఉపయోగిస్తున్నాడుగదా. సమయానికి అని పనిచేయక పోవచ్చును. దానిననటమెందుకు. విద్యుచ్ఛక్తి అదృశ్యం కావచ్చును. ప్రతి ఆఫీసులోను ప్రత్యేకమైన జెనరేటర్ పెట్టుఉండదుగదా. ఇక ఆయంత్రం వచ్చేవఱకు నోటిలో వేళ్ళు పెట్టుకుని పెట్టుకుని వేచియుండాలి. లేదా, వీలైనంతవఱకు "మామూలు" పద్ధతిని ఆయంత్ర సహాయం లేదనుకుని - పని చేయాలి. ఇది కష్టసాధ్యం, అందులో యంత్ర

# This Page is Sponsored by IMMEDIATE CARE PSYCHIATRIC CENTER

## What is ICPC?

It is a psychiatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

## Feel the difference!

Crisis stabilization: We have a 24-hour answering service in the event of an emergency, Referral Services. Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules. WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910
www.DrToPatient.com/DrSRao

## SERVICES

CHILD, ADOLESCENT, ADULT,
GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT
TREATMENTS/THERAPY
OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA
Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
28 Hill Road
Parsippany, NJ 07054


సేవకు అలవాటు పడిన వారికి మఱి "క్యూ" పొడవు ఎందుకు త్వరగా తగ్గుతుంది? "క్యూ" లో మధ్య నుండి యెవరో కొంటెగా కేక వేస్తాడు, "అసలు యంత్రం ఆగిందో లేక---" ఇది కిటికీ లోపలి ఉద్యోగికి వినపడితే, రంగం ఇం కా చెడుతుంది.

ఇవన్నీ పైపై మెఱుగుల లాంటి నివారక మార్గాలు. అసలు సమస్యలు మూడు ఉన్నాయి. ఒకటి, కిటికీకి ఎదురుగా నిల్చిన జనం యొక్క పంక్తులు మన జనాభాలాగానే వృద్ధి అవుతున్నాయి. ప్రజల అవసరాలు, వసతులు కొఱకు అర్ధనలు, ఇనుమడిస్తున్నాయి. రెండు, చాల రంగాలలో అవి తీరేందుకు వీలయినంతగా సరఫరా లేదు. దానికి అత్యుత్తమ ఉదాహరణం "త్రాగేనీరు" విషయంలో దొరుకుతుంది. మూడు, దినదినం పొడుగవుతున్న "క్యూ"లను ఉన్న సరుకుతో త్వరగా తృప్తి పఱిచి పంపగల ఆత్రత, నైపుణ్యం చాల తావులలో తగ్గు ముఖంలో ఉంది. ఈ కారణాలను పూర్తిగా తొలగించటం తేలిక అయిన పని కాదు. కాని పై రెండవ మూడవ కారణాలను ప్రభుత్వం కొంత శ్రమపడి తగ్గించవచ్చు. అయితే ఉద్యోగుల జాప్యం మీదకాని వారి "యితర" అపేక్షల మీదగాని ప్రభుత్వం తీవ్ర దృష్టి సారించి నట్లయితే, అసలుకే మోసం రావచ్చు. వారు ఠపీమని సమ్మె ప్రకటించవచ్చు. బహు రాజకీయ పక్షాలున్న ఈ రోజులలో వారికి సాయం ఏకొన్ని వర్గాలనుండియో తప్పక దొరుకుతుంది. అసలు ప్రభుత్వాలే సూది మొన బలంతో నడుస్తున్న యీరోజులలో ఇది వారు భయపడవలసిన విషయం. అందువలన కన్ను మూసీ తెఱవక ప్రభుత్వాలు - మధ్యమధ్య ఏదో ప్రకటనలు చేస్తూ - వినియోగదారులకు కొంతగా కన్నీరు తుడుస్తూ ఉంటారు.

సూక్ష్మ సమాపనం "క్యూ" అన్నది వస్తుతః గర్హ్య మైనది కాదు. చాల పట్ల అది తప్పదు; ఉపయోగకరం. కాని అది అదేపనిగా పెరుగుతున్న సందర్భంలో దాని వాస్తవిక ఆవశ్యకతను గూర్చి ఆలోచించి, దానికి తగు నివారణోపాయాలు సృష్టించి, అది సరిగ నిర్వహించే సూటి మార్గాలను అనుసరించాలి. ఈ వ్యవహారంలో ప్రభుత్వం పాలు ఎంతో, ప్రజల పాలు కూడ అంత ముఖ్యం. "క్యూ" పద్ధతి వ్యక్తులందఱను ఒకే రకం సంఖ్యలుగా వ్యవహరిస్తుంది. ఇది అంతగా తగని పరిస్థితి కాకపోయినా. ప్రతి వ్యక్తి యొక్క ప్రత్యేక శారీరక స్థితిని గమనించి తగు వైద్యం ఈయవలసిన చోట్ల కేవలం "క్యూ" పద్ధతిని మించిన వ్యక్తిగత సమాలోచనం అవసరం. అప్పుడుకాని, మొదటి పుటలో నేను సూచించిన నిండుచూలాలి దుస్థితికి తగు సమయోచిత వైద్య సౌకర్యం చేకూరదు.

## Sri Ganapati Sachchidananda Swamiji

**- Padma Lanka, Grade 10**

Avadhoota Datta Peetham Peethadipati, Sri Ganapati Sachchidananda Swamiji, is revered as an avatar of Lord Dattatreya. Millions of devotees world wide look up to Him as their Gurudeva. Sri Swamiji is extremely well known for his meditation and healing music and scores of people are cured everyday, thanks to His Music. Here are a few details.



His Holiness SRI SRI SRI GANAPATI SACHICHIDANANDA SWAMIJI an accomplished Nada yogi was born on May 26, 1942 in the precincts of Brahmakunda the holy tri-river confluence and a natural Sri Chakra point to Siddha Yogini Mata Jayalakshmi, belonging to the lineage of Sri. Venkatamakhi (the famous musicologist who introduced the Mela Kartha system of Carnatic classical music) and Narasimha Sastry. Initiated into the Nada Yoga by his mother, Sri Swamiji has attained Nada Siddhi by receiving god sent musical instruments through the river Cauvery.

As ordained by his mother the Nada Brahma has focused on providing mystical benefits of the music to the mankind at large. He has continued his research on music for over 3 decades before announcing the much practiced Raga Ragini Vidya – the curing component of the traditional music. Till date Sri Swamiji has performed concerts of music for Meditation and healing all over the globe in more than 150 places and has been lauded the Global Ambassador of the Carnatic music for its healing effects.

Scores of devotees have benefited from Sri Swamiji's music to the astonishment of the medical community. This draws our attention to the similarity we observe in the lives of the music trio. There are many living examples who have been cured of dreaded ailments like lumbar puncture, Leukemia, Final stages of cancers, heart, stroke and congenital ailments. Members of the medical fraternity world wide are continuing to utilizing the valuable research and music Sri Swamiji has made available. The research has manifested in establishing healing rooms and inventing biofeedback machines. To aid his research and music publications Sri Swamiji has established the first ever 128 bit hi-tech audio recording studio (Nada Nidhi) in his own Ashrama in Mysore.

His contributions to the music world included establishment of Sapta Swara Devata mandapa a unique and the first ever temple The world's first and only Sapta Swara Devata Mantapam in 1998: This Mantapa has deities of the godheads representing the seven musical notes. Sa-Agni, Ri-Brahma, Ga-Saraswati, Ma-Parameshwara, Pa-Maha Vishnu, Da-Maha Ganapati and Ni-Surya Narayana. This is a part of the Nada Mantapa the finest acoustic auditorium in Asia with Twenty-two gigantic Tamburas have been sculpted and positioned gracefully against the 22 pillars of the auditorium. These 22 Tempuras represent the 22 Shrutis mentioned in the Sangeeta Shastra.

To develop the talent of performing musicians Sri Swamiji has established the Raga Ragini School of music under the aegis of Avadhoota Datta Peetham in his leadership. To encourage the performing musicians he has instituted titles of Nada Nidhi, Nada Chakravarthy and Asthana Vidwan (Dattapeetham) which are highly coveted among the present day musicians. The accomplished musicians ranging from the Violin Choudappa to Mandolin Srinivas have performed in the August presence of Sri Swamiji and have humbly stated that they have learnt a lot from His divine music.

The following 2 examples are only the endorsements of the public acceptance of Sri Swamiji's music as a transforming medium.

Some of the prisons in India play and conduct Sri Swamiji's music and Bhajan sessions for the benefit of the inmates.

The occidental acceptance of His music came in a rather high tech way. The public telephone booths (telecabs) in Switzerland play Sri Swamiji's music to cleanse the mixture of vibrations the user may leave in the area.

The reinstatement of the healing prowess of the Carnatic classical music, as a Raga Ragini Vida, his research based approach to the music system in making it much more beneficial to the mankind, his support and encouragement towards contemporary musicians, his unparalleled prowess as a VAAGGEYAKARA (composer & singer), his interest in flying the baton of Carnatic music high in the globe, above all his celestial music which enables mankind to transcend the mundane existence and helps achieve salvation (the chief objective of Nadopasana) makes him the true NADA BRAHMA.

# లిటిల్ ఇండియా

-- శ్యామలాదేవి దశిక, North Brunswick, NJ



ఈ దేశం వచ్చిన వెనకటి రోజుల్లో ఇక్కడ దొరికే కాబేజీ, స్పినాచ్‌లతో సరిపుచ్చుకొని భోంచేసే వాళ్ళం. ఆ తరువాత ఎప్పుడైనా వీకెండులో అతిధులు వస్తే ప్రత్యేకంగా వంకాయ కూరలు, ఆనపకాయ పులుసులు చేసుకొని అపురూపంగా తినేవాళ్ళం. ఇప్పుడు ప్రతిరోజు మన దేశవాళి కూరలు లేనిదే భోంచేయలేని పరిస్థితికి వచ్చాం.

అన్నిటిలాగే అమెరికాలో ఇప్పుడు మనవైపు కూడా దొరకని కూరలు, మనకు మూడువందల అరవైరోజులు లభ్యమవుతున్నాయి. చాలా రోజులు మేము రెండు వారాలకొకసారి ఒక గంట డ్రైవు చేసుకొంటూ వెళ్ళి మన కూరలు తెచ్చుకొనేవాళ్ళం. మధ్యలో అవసరం వస్తే ఇక్కడి కూరలతో సర్దిపుచ్చుకొనేవాళ్ళం. తర్వాత నెమ్మదినెమ్మదిగా ఏదో సామెత చెప్పినట్టు రుచి మరిగిన .. అన్నట్టు వారం వారం వెళ్ళటం మొదలు పెట్టాం! ఇప్పుడు ఈ డ్రైవు చేసుకుంటూ వెళ్ళే బాధ లేకుండా అందరికి సౌకర్యంగా స్ట్రీటు కొక స్టోరు (లు) వెలిసాయి!! మరి పక్కా తెలుగు భోజనానికి అలవాటు పడ్డాం అంటే తప్పు మనదా? అన్నట్టు తెలుగు భోజనం అంటే గుర్తొచ్చింది, ఈమధ్య, పెళ్ళి అవటంతోటే ఢిల్లీ వెళ్ళిపోయిన నా ఫ్రెండు ఇక్కడికొచ్చినప్పుడు డిన్నరుకు రావే అని పిలిచా. వెంటనే "అమ్మబాబోయ్" అంది. అదేమిటే లక్షణంగా భోజనం పెడ్తా అంటే అలా భయపడుతున్నావు అంటే "నిజమేనే, ఇక్కడ ఏవో కొత్త వంటకాల్ని రుచి చూడచ్చనుకొంటే ఎక్కడికెళ్ళినా అందరూ వంకాయ కూరలు, పులిహోరలు, బొబ్బట్లు .... నావల్లకాదు" అంటూ శరణు కోరింది. సరే దాని ఖర్మ అని వదిలేసా.

మాఇంట్లో ఇండియన్ స్టోరుకు వెళ్ళటం అంటే మావారికి ఎంత ఇష్టమో నాకు అంత చికాకు. ఏమీ తోచకపోతే అలా వెళ్ళి కూరలు పట్టుకొస్తానోయ్ అంటూ పరిగెత్తుతుంటారు.

"స్టోరుకు వెళ్ళి కూరలు కొనడానికి ఇంటరెస్టు లేదంటావు. తినేటప్పుడు మాత్రం ఇంటరెస్టుగానే తింటావు." అంటూ నన్ను వెక్కిరిస్తుంటారు మావారు. కానీ నాకు ఇండియన్ స్టోరుకు వెళ్ళటం ఇష్టం లేకపోవడానికి కారణాలున్నాయి.

మన షాపులు ఎప్పుడు చూసినా జనంతో కిటకిట లాడుతూ వుంటాయి. ఏ స్టోరుకు వెళ్ళినా గజిబిజి. గందరగోళం. వీటికితోడు హోరెత్తిపోతూ సినిమా పాటలు. ఇదంతా చూసి నాకు గాబరా వచ్చేస్తుంది. కొట్లల్లో జనాలు వున్నారంటే వుండరూ మరి! కొనేది ఒకళ్ళయితే, వెంబడి పదిమంది వుంటారు, పెళ్ళివారకుమల్లే. పోనీ వచ్చిన వాళ్ళు గమ్మున కావల్సినవి తీసుకొని వెళ్తారా అదీ లేదు. కనిపించిన వారితో బాతాఖానీ వేసుకొని ఇమ్మిగ్రేషన్ దగ్గరనుంచి ఇంటరెస్టు రేట్లదాకా అన్నీ అక్కడే మాట్లాడేసుకోవాలి. వుయ్ షుడ్ మీట్, వుయ్ షుడ్ మీట్ అంటూ ఎక్కడలేని ఆపేక్షలు, ప్రేమలు అక్కడే ఒలకబోసుకుంటారు.

పోనీ ఒక్కళ్ళే వచ్చిన వాళ్ళేమన్నా ఒరగపెడతారా అంటే అదీ లేదు. ఇంట్లోకి కావల్సిన వస్తువులు లిస్టు రాసుకొనో, రాయించుకొనో రావచ్చుకదా. ఆ పని చేస్తే చెయ్యరు. అక్కడకొచ్చి అప్పుడు ఫోనులో ఎంక్వైరీ మొదలుపెడతాడు మహానుభావుడు పప్పుందా ఉప్పుందా అంటూ.... ఇంకొక రకం వాళ్ళుంటారు. ఆ భార్యామణి గారు కావల్సినవేవో ముందుగా చెప్పక పోగా షాపుకెళ్ళి ఫోను చెయ్యమని ఆర్డరు జారీ చేస్తుందనుకుంటా! ఆయనగారు బుద్ధిగా షాపులో ప్రతి కూర ముందు నిలబడి వాటి గుణగణాలు, రంగులు, సైజులు ఫోనులో వర్ణించటం మొదలు పెడ్తాడు. ఇంక మూడో రకం, జన్మలో బజారు వెళ్ళి వెచ్చాలు కొనని బాపతు. కొట్లోకి వచ్చాక అప్పుడు ఫోనులో మొదలు పెడతాడు హోంవర్కు" అల్లం ఎలా వుంటుంది? బెల్లం ఎక్కడ వుంటుంది" ...... అంటూ.

షాపులోకి కొత్త దంపతులు వచ్చినప్పుడు వాళ్ళ సంభాషణలు తమాషాగా వుంటాయి. ఒకసారి, అప్పుడే ఈ దేశానికి వచ్చిన భార్యను మొదటిసారిగ తీసుకువచ్చినట్టున్నాడు. షాపులోకి రాగానే ఉత్సాహంగా "ఇవిగో వంకాయలు, బెల్‌పెప్పర్స్, మామిడికాయలు, ఉల్లిపాయలు... ఏం తీసుకొందాం?" అని అడిగాడు. ఆ అమ్మాయి కూరలన్నీ ఒక్కసారి కలియజూసి విసుగ్గా మొహం పెట్టి "ఇక్కడన్నీ పెద్దగుంటయి పాడు" అంది. అ అమ్మాయి అన్న తీరుకు నాకు నవ్వొచ్చినా, అంతలోనే ఈ దేశం వచ్చీరాగానే అమెరికా అంటే ఏమిటో ఒక్క ముక్కలో చెప్పిన ఆ అమ్మాయి తెలివితేటల్ని మెచ్చుకున్నాను.

మరొకసారి నేను, నా ఫ్రెండు కలిసి షాపుకు వెళ్ళాం. అదే టైములో ఒక కొత్త దంపతులు వచ్చారు. ఆ అమ్మాయి ఏ కూర



Raja Kanukollu
Broker Associate

## Need a full-time, TOP PRODUCING, award winning Real Estate Broker?

**Put experience to your advantage..... Call Raja!**

*Fluent in Hindi, Telugu and Tamil!!*

Call Raja for a *FREE* Market Analysis....just 20 minutes of your time!

***Meet Rajagopal Kanukollu..........***

- Century 21 Centurion Honor Society
- NJAR Silver Award 2005
- 15 Years Real Estate experience
- Broker Associate
- Centurion Award Winner (1999 - 2005)
- Trained in mortgage qualification
- Insurance licensed
- Serving Middlesex & Somerset Counties
- Edison resident for 20 years

Century 21 Real Estate for Your World

John Anthony Agency
1815 Oak Tree Road
Edison, NJ 08820

Office: (732) 906-2300, x13
Cell: (732) 762-1076
rajaedison@hotmail.com

# OMEGA TRAVELS

18 E. Harrison Place, Livingston, NJ 07039

Centrally located in New Jersey

**Professional Service**

**Plan your next trip with us!**

**Best Fares**

Call
**SHYLA**

TEL: (973) 992-0138 (973)-992-0143 FAX: (973)-992-5491
Email: Omegatravels@home.com Omegatravels@hotmail.com

**Visit: www.travelomega.com**

Call for emergency travel needs/passport service

తీసుకోబోయినా అతను అది వద్దు, ఇది వద్దు అంటున్నాడు. ఆ అమ్మాయి చూసి చూసి చివరకు సూటిగా అడిగేసింది "ఏం ఎందుకని?" అని. అతను భర్త హోదాలో "ఆ కూరలేవీ నాకిష్టంలేదు" అన్నాడు. ఆ అమ్మాయి వెంటనే "అవన్నీ నాకు ఇష్టమే" అంటూ వెనక్కి వెళ్ళి గబగబ అతను వద్దన్నవన్నీ తీసుకొంది. వెంటనే నేను "సెభాష్ పిల్లా" అని మనసులోనే అభినందనలు చెప్పా! పక్కనే వున్న నా ఫ్రెండు నాతో "చూడు ధైర్యం అంటే అలా వుండాలి. మనమూ వున్నాం ఎందుకూ" అంటూ ప్రేమగా అసూయ పడ్డది!

ఇండియన్ స్టోరులో ఎవరైనా పెద్దవాళ్ళు కనిపిస్తే మావారికి మహా ఆనందం "ఆవిడ అచ్చు మా దొడ్డమ్మల్లేవుంది. ఆయన మాట్లాడుతుంటే మా మామయ్యను చూసినట్టే వుంది" అంటూ సంబర పడిపోతూవుంటారు. ఒకసారి ఒక తండ్రి-కొడుకులు వచ్చారు. ఇండియాలో ఎప్పుడూ బయట తిరిగే మగవారికి ఇక్కడకు రాగానే పాపం కాళ్ళు కట్టేసినట్టు అనిపిస్తుంది. ఆ పెద్దాయనకు కారు దిగి స్టోరులో అడుగు పెట్టగానే ఎక్కడలేని ఉత్సాహం వచ్చేసింది. షాపులో ప్రతి ఒక దాని ధర చూడటం, దాన్ని వెంటనే రూపాయల్లోకి మార్చిపారేసి "అమ్మో ఇంతింత ధరలే" అంటూ గుండెలు బాదుకుంటూ "పది రూపాయలుకూడా చెయ్యని వస్తువును పది డాలర్లకు అమ్మి మిమ్మల్ని దోచి పారేస్తున్నారు" అంటూ పెద్దగా వాపోవడం మొదలుపెట్టాడు. వాళ్ళ అబ్బాయి "నాన్నా నెమ్మదిగ మాట్లాడండి. వాళ్ళు వింటే ఏమన్నా అనుకుంటారు" అన్నాడు. ఆయన వెంటనే "వింటే ఏమిటట? నేను వాళ్ళు వేసిన ధరలే కదా చదువుతున్నాను. అయినా ఆ పీనుగులకు తెలుగొచ్చి ఏడవదులే, వాళ్ళ మొహాలు చూస్తే తెలీటల్లా" అన్నాడు. ఆ అబ్బాయి ఆయన్ని శాంతపరచటానికి "ఇండియాలో రూపాయల్లో ధరలు వున్నట్టే ఇక్కడి వస్తువు ధరలు డాలర్లలో వుంటాయి" అంటూ సర్దిచెప్పబోయాడు. "అది నాకూ తెలుసులేవోయ్, పెద్ద చెప్పొచ్చావు. ధరలైతే డాలర్లలో వున్నాయి గానీ వాళ్ళు అమ్మేది ఇండియా సరుకేగా!" అంటూ వాదనకు దిగాడు. పాపం ఆ అబ్బాయి అవస్థచూస్తే జాలేసింది!

ఒకరోజు నేను స్టోరులో అడుగుపెట్టగానే ఎదురుగుండా చింతకాయలు కనిపించాయి. వెంటనే ఎక్కడ అయిపోతాయో అని తీసుకోవడం మొదలుపెట్టాను. ఇంతలోనే ఒక పెద్దాయన వచ్చి "ఏమేవ్ ఇక్కడకు రా ఒకసారి" అంటూ పెద్దగా భార్యను కేకేసాడు. ఆవిడ కూడా ఆయనకు తగ్గట్టుగానే "ఏమిటండీ మీ అరుపులు, ఏవన్నా కావాలంటే అమ్మాయిని అడగొచ్చుగా?" అంటూ దీర్ఘం తీస్తూ వచ్చింది. ఆయన వెంటనే "దాని మొహం దానికేంతెలుసు, ఇక్కడ చింతకాయలున్నాయి తీసుకో" అన్నాడు.

"ఇప్పుడు చింతకాయలేంచేసుకుంటాం? " అందావిడ.

"ఏంచేసుకోవడమేమిటే? పచ్చడి చేద్దువుగాని" అన్నాడాయన.

"పచ్చడికి రోలు కావద్దుటండీ? మన అమ్మాయి వాళ్ళింట్లో లేదుగా?" అందావిడ. పాపం ఆయనకు ఎలాగైనా పచ్చడి తినాలని కోరికగా వుంది కాబోలు "నీకెందుకు ఎలాగో అలాగ నేను తొక్కుతాగా ఇవి అయిపోయేలోగా నువ్వు తీసుకో" అని వెంటనే నావైపు తిరిగి "అమ్మాయ్ నీ దగ్గర రోలుందా?" అని అడిగారు. నేను "లేదండీ" అని, అక్కడే వుంటే తొక్కడానికి సాయం ఎక్కడ అడుగుతాడో అని గబగబ వచ్చేసాను! అప్పటినుంచి చింతకాయలు చూసినప్పుడల్లా ఆ దంపతులు గుర్తుకొస్తారు!

ఇలా ఇండియన్ స్టోరుకు వెళ్ళటానికి ఆసక్తి లేకపోవడానికి నాకు బోలెడు కారణాలు వున్నాయి. అర్థంచేసుకోరూ మావారు. ఆయన దృష్టిలో ఇవన్నీ కుంటి సాకులు. అసలు కారణం "నీకు కూరలు ఏరడానికి బద్ధకం. ఆ సంగతి ఒప్పుకోవడం ఇష్టంలేక ఏవో కథలు చెప్తావు" అంటూ నన్ను ఎత్తిపొడుస్తూ వుంటారు. మావారు అన్నదాంట్లో కొంత నిజం లేకపోలేదు. నేను షాపునుంచి త్వరగా బయటపడటానికి కావల్సినవేవో గబగబ తీసేసుకొని వచ్చేస్తా. మావారు మాత్రం చాలా శ్రద్ధగా, ఓపికగా మంచి కూరలు ఏరి మరీ పట్టుకొస్తారు. అవకాశం దొరికితే చాలు, కూరలు ఏరడంలో తీసుకోవల్సిన చర్యలు, తగుజాగ్రత్తలు గురించి పక్కవాళ్ళకు ట్యూషన్ ఇచ్చేస్తూ వుంటారు. వాళ్ళు మరి కొంచెం అవకాశం ఇస్తే తనే స్వయంగా ఏరి ఇచ్చి తృప్తి పడుతూ వుంటారు.

నేను ఇలా చిరాకు ప్రదర్శించినప్పుడల్లా మావారు "అదేనోయ్ లోకం అంటే, రకరకాల మనుష్యులు, మనస్థత్వాలు, ప్రవృత్తులతో కలసి కలగూరగంప లాంటిది" అంటారు. అసలు అందరూ ఒక్కలా (నాలా) వుంటే జీవితం చప్పగా వుంటుందిట. ఇంక అందులో మజా ఏముంది? అని నవ్వుతారు. షాపులో సందడి చూసి గందరగోళం అనుకోవడం నా అజ్ఞానంట. అసలు, నేననుకొనే ఆ గందరగోళంనుంచి బోలెడు విషయాలు నేర్చుకోవచ్చంటారు మావారు. మారుతున్న కాలం, దానితోపాటు మనవాళ్ళలో వస్తున్న మార్పులు, మంచి-చెడు తెలుసుకోవాలంటే పనిగట్టుకొని ఇండియాకే వెళ్ళనక్కరలేదు, ఇలాంటి చోటుకు వెళ్ళినప్పుడు కూడా చాలా తెలుసుకోవచ్చు అంటూ నాకు బోధిస్తూ వుంటారు !

ఆలోచించగా మావారి వాదనలో ఎంతో నిజం వుందనిపించింది. నిజమే ఆ అమ్మాయి అలా నిర్భయంగ అడగటమే కాక తన ఇష్టాన్ని అమలులో పెట్టగలిగిందీ అంటే అది ఈ నాటి ఆడపిల్లలలో వున్న ఆత్మవిశ్వాసానికి నిదర్శనం. సెల్ ఫోన్ షాపింగ్ ఇప్పటి తరాల లైఫ్ స్టైల్. పొరుగూరికి వెళ్ళినంత సులభంగ మన పెద్దవాళ్ళు దేశదేశాలు వెళ్తున్నారూ అంటే ఈ ప్రపంచం ఎంత దగ్గరవుతున్నదో తెలుస్తున్నది.

ఇప్పుడు నేను పూర్తిగా మారిపోయాను. ఇండియన్ స్టోరుకు చిరాకు పడకుండా వెళ్ళి కూరలూ గట్రా తెచ్చుకుంటున్నాను. కానీ నేను తెచ్చే కూరలు చూసి మావారు మాత్రం చికాకు పడుతూ వుంటారు ఎందుకోమరి!!

## నాదోపాసకుడు-రామభక్తుడు త్యాగయ్య

- రాధాభవతారణీదేవి

ఆరభి రాగం- రూపకతాళం - శ్రీత్యాగరాజ కృతము

29 మేళకర్త ధీరశంకరాభరణజన్యము - ఔడవ సంపూర్ణము.

సరిమపధస -సనిధప మగరిస

పల్లవి: నాదసుధారసం బిలను నరాకృతాయ మనసా "నాదసుధా"

అనుపల్లవి: వేదపురాణాగమ శాస్త్రాదుల కాధారమౌ "నాదసుధా"

చరణము: స్వరములు ఆరొక ఘంటలు వర రాగము

కోదండము దురనయదేశ్యము త్రిగుణము నిరతగతి శరమురా

సరససంగతి సందర్భము గల గిరములు రా

ధర భజనే భాగ్యమురా త్యాగరాజు సేవించు

"నాదసుధా"

గిరములు - వాక్కులు

కోదండ రామునకు కోదండమే ప్రధానమైన అలంకారము. ఆకోదండమనెడి ధనుస్సునే తమ నాద విద్యా స్వరూపముగ భావించి వర్ణించుకున్నారు శ్రీత్యాగరాజస్వామి. ఈ ధనుస్సునందు యారున్నొక్క చిరుగంటలు కలవనిరి. అందు వెడలు "ధ్వనులే ఆరున్నొక్క స్వరములు. ఇవియే సప్తస్వరములు - సరిగమపదని. సప్తస్వరములు అని చెప్పకుండ ఆరున్నొక్కటి (ఆరు ఒకటి ) అనుటలో గల విశేషము గలదు. షట్ - జ - షడ్జమము - స. రి నుండి ఆరు స్వరములున్నూ ప్రధానమైన (ఈఒకటి) షడ్జమము నుండి యే పుట్టినవి. షడ్జము తక్కిన "రిగమపదని" - ఆరు స్వరములకు జనకమై యున్నదని సంగీతకోవిదులు చెప్పుచున్నారు.

"వరరాగము కోదండము" సంగీతమునకు రాగము ప్రధానము. దీనిని "కోదండము"గా పోల్చుకొనిరి. "రాగము"లు మూడు విధములు - ఘన, నయ, దేశ్యములు. ఈమూడు ను కోదండమునకు అల్లెత్రాడుగా చెప్పినారు. ఇందు "నిరతగతిశరమురా" ఇందు నియతగతిని ఒకదాని తరువాత ఒకటి లక్ష్యశుద్ధితో బయలుదేరునట్టి బాణములే "లయ" అని చెప్పుచున్నారు. "సరస సంగతి సందర్భముగల గిరములురా" శ్రీరాముడు చేయు ప్రసంగ (గిరములు) వాక్కులే "సరస" సంగతులని శ్రీత్యాగరాజస్వామి చెప్పియున్నారు. ఇటువంటి లక్ష్యముతో శ్రీరామరూపమును ధ్యానించుచూ చేయునట్టి "భజనే భాగ్యమురా" యని పరమానందస్థాయిలో "మనస్సునకు" బోధించుచున్నారు.

ఈ కీర్తనలో సంగీత శాస్త్ర లక్ష్యలక్షణములను తేటతెలుగులో పండితపామరులకు అర్థమగు సులభశైలిలో తెలియ చేయుచున్నారు. మనస్సునకు బోధించుట శ్రీత్యాగరాజస్వామివారి ప్రత్యేకలక్షణము. శ్రీగురుస్వాములు చేయు సంకీర్తనమే తానారాధించు శ్రీరామచంద్రుని రూపముగా భావించుచూ ఆభావ శుద్ధిని నాదోపాసకులకు అందించుచున్నారు. సర్వేశ్వరుడు సర్వజ్ఞుడు. నాదస్వరూపుడు. సక ల వాఙ్మయమునకు ఆధారుడు. కనుకనే నాదమనెడి అమృతము మానవావతారమూర్తియగు శ్రీరాముని రూపమైనదని సందర్భోచితముగా సమన్వయముగావించు సాధనము - సాధ్యము ఒక్కటే యనెడి తత్త్వము ఎంతో గంభీరముగా చెప్పుచున్నారు యీకీర్తనలో. శ్రీరామ భక్తి సామ్రాజ్యమేలిన సార్వభౌముడు శ్రీత్యాగరాజస్వామి "బంటురీతి కొలువియ్యవయ్య" ------- అని శ్రీరామునికి ఆత్మసమర్పణ చేసుకున్న మహనీయులు.

"నాదోంకారస్వర" "విదుల" కు సంగీత "కోవిదులకు" ......."తారకమనిచేసినశత "రాగరత్నమాలిక" చే మ్రొక్కెద.

---

LIFE MEMBER TFAS | MYLAPORE TALK | APRIL 2006

# A multi-faceted personality



Brahmaramba Rao is a colourful combination of musician, composer, painter, fashion designer, yoga teacher and Reiki master.

A resident of Rajah Annamalaipuram, she has been composing songs extempore on Hindu deities for more than three decades.

Amba, as she is known to her friends, was interested in vocal music and was captivated by the veena from her early years. However marriage at the age of thirteen, and household responsibilities prevented her from learning the art.

'Family commitments were many and I had no time for music. I used to stand in front of a mirror and hold a mat like a veena and play on it. It was a way to vent my feelings ' she recalls.

It was only when she was 32, during her stay at Kolkata that she started lessons on the veena from Janaki Rangan. Her tutelage continued under Veera Badra Rao of Benares and N C Parthasarathi, Chennai. Kolkata was the origin of her music but it was New York that propelled her to great heights.

'My music received an impetus during the 16 years of my stay there. I performed and taught many students including Americans. During my visits to Chennai I enhanced my skills by taking lessons from noted veena player Chittibabu' .

How did the musician turn composer?

'At Kolkata, I stayed by the river Ganges and the sound of its flow was like a divine voice instructing me to compose a song. Words formed in my mind and I started humming a tune and the *raga* and beat fell in place automatically. From thenon, I have composed nearly 60 songs . The remarkable feature is several of my compositions took shape during bouts of illness'.

All her 60 compositions are in Telugu, her mother tongue, and have the Mudra 'Sriguru'.

'Ambal is my guru. My mind is filled with her thoughts that even a plant seems to bear her form. When such visions occur I am automatically driven to compose a few verses', she explains.

Today Amba shunts between India and US, teaching music, Reiki and yoga. However she has shunned fame.

'Fame is not my cup of tea. My music is for myself and the compositions are the outcome of my spiritual state. I have never made efforts to popularise them. Things will take their own course if need be', she modestly says.

— *Talk Team*

# Booming Investments!!

## Hyderabad Properties!

**PLOTS, FLATS, Independent Houses, LANDS**

**Commercial & Office Complexes**

**Lakshmi Realtors,** promoted by **NRIs from USA,** has been in the business since 1995 and made **excellent profits** for the investors. Our speciality and expertise is in **Hyderabad properties**

## *Hyderabad: The Most happening metropolis in India*

1. Major MNC's: WIPRO, Infosys, GE, Dell, Satyam etc., are already set and planning very big expansions, creating hundreds of thousands of new jobs.
2. Here comes the Fab City & many others in IT, BPO, Education and Research.
3. The Wall Street Journal (The most prestegious business news daily in the world) identified *Hyderabad as the city to grow.*
4. Home for ISB, IIIT, JNIDB, Dr. Reddy Labs,Bio-Technology Park etc.

## *Invest in Hyderabad and get Profited !!!*

*Plots near new international Airport in Shamshabad at very reasonable cost. Please browse **www. lakshmirealtors.com** and click on the "plots near Shamshabad" for full information

***Maintanance of Properties in Hyderabad:** We do rent out, collect the rents and deposit in to your Bank Accounts for a small fee. **We protect your properties!**

***Correspond:***
**buy_sell@lakshmirealtors.com**

Lakshmi Realtors

*India:* 8-3-945/A/12 Nagarjuna Nagar,
Ameerpet, Hyderabad - 73, A.P., India
**Tel:** 1-248-432-1850 (VOIP)
or 011-91-40-66615573 /72

*USA:* 32969 Hamilton CT # G 100,
Farmington Hills, MI - 48334.
**Tel:** 1-248-324-0656.
or 011-91-40-66615573 /72

**Our website:** www.lakshmirealtors.com

# QUALITY DENTAL CARE

**Gentle Dental Care In A State Of The Art Facility**



**Our Services Include**

Preventive Care for Children and all age groups
Fillings
Non-surgical gum Treatment
Dentures
Root canal Treatment
Crowns
Implant Restorations

**We accept most Dental Insurances**
**Emergencies seen promptly**
Convenient Hours
Affordable Fee

We welcome you to visit our office, meet our friendly staff and doctor who speak your language.

Asha Mandalapu, DMD
3197, Rt 22 East
Branchburg, NJ 08876.
(908) 243 0500

# *Shanthi Travel, Inc.*

194 Diamond Bridge Ave., Hawthorne, New Jersey 07506
Ph. 973-423-4444; FAX: 973-423-4459
Shanthitravel_99@yahoo.com


## IN MEMORY OF SHANTHI SRIKONDA

### DECEMBER 27, 1941 - JUNE 11, 2001



There are so many memories
Every summer holidays you anxiously
waited for my visit
You were so anxious to see and spend
the time with me
And how all your friends teased you

You were always happy to share
your flowers with everyone
I always remember your smile
as you gave the roses to friends
And making little garlands
and wearing them yourself
You loved the smell of Jasmines
and Chrysanthemums
You were so excited to see all
the beautiful colors in the garden
I am glad I can still maintain and
keep giving the flowers to everyone
I know that you are always with me
in the garden

After three beautiful grand daughters,
Raina, Shanivi and Nalin
We are blessed with a grand son, Vikram
It is five years since you left all of us
We know that you want us to go on with our lives
You give us that confidence and determination



*We all miss your advice and wisdom*

***Your childhood sweetheart***
***and always loving husband, Satya,***

***Shashi, Vijaya and Shanivi***
***Sanjay and Nalin***
***Susheel, Susan, Raina and Vikram***